జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 157 | హైదరాబాద్, ఆగష్టు 20 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00




# గులాబీ బాస్‌కు... సర్వేల షాక్!

**బీఆర్ఎస్ 20 నుంచి 25 సీట్లు**
**కాంగ్రెస్ కు 80 నుంచి 90**
**బీజేపీ 5 - 8, ఎంఐఎం 7-8, ఇతరులు 0-1**
**రోజురోజుకు పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్**
**అంతకంతకు పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్**
**బండి తొలగింపుతో బీజేపీ డౌన్..**
**మీడియా సంస్థల సర్వేలో షాకింగ్ నిజాలు**

## భారీగా పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్..

సీఎం కేసీఆర్ అంచనాలకు భిన్నంగా ఆ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకు భారీగా పడిపోతోంది. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ నవీకరణల్లో భాగంగా బీఆర్ఎస్ ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోతోంది. వీటన్నింటికీ ప్రధాన కారణాలుగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు గా , మంత్రులు గా చేనున్న వలువురు అవినీతి, అక్రమాలు, వలురకాల ఆగడాలు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ దందాలు. సిటిల్మెంట్లు, పోలీస్ పైరవీలు లాంటి వాటితో ప్రజలను చిత్రహింసలకు గురి చేయడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మళ్లీ వారికే సీట్లు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో, ప్రజలు మరింత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ అరాచక పాలనను మరో ఐదేళ్లు భరించేందుకు సిద్ధంగా లేమని ప్రజలు చెప్తున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ పై వ్యక్తం అవుతున్న వ్యతిరేకత లో సింహ భాగం గులాబీ బాస్ కేసీఆర్ పై ఉండటం కొనమెరుపు.

(మిగతా 2లో..)

## గ్రేటర్ హైదరాబాద్ సిగలో...
# మరో మణిహారం

## స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్: హైదరాబాద్ ప్రజలకు మరో బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. నగరంలో ట్రాఫిక్ కష్టాలను తొలగించడంలో భాగంగా ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు రూ.450 కోట్లతో నిర్మించిన స్టీల్ బ్రిడ్జినిమంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎంపీ కే.కేశవరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయ లక్ష్మి, ఎమ్మెల్యే ముఠ గోపాల్ పాల్గొన్నారు. స్టీల్ బ్రిడ్జి ప్రారంభంతో నాలుగు జంక్షన్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఇందిరాపార్క్, అశోక్‌నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్లో ట్రాఫిక్ సమస్య లేకుండా బాగ్‌లింగంపల్లి వీఎస్టీ జంక్షన్‌కు సులభంగా చేరుకోవచ్చు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గిపోనుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం, హిందీ మహా విద్యాలయం వరకు వెళ్లేందుకు ప్రయాణ సమయం తగ్గిపోతుంది. ఇప్పటికే ఈ బ్రిడ్జికి మాజీ హోం మంత్రి నాయిని నర్సింహా రెడ్డి పేరు పెట్టిన విషయం తెలిసిందే.

## రానున్న రోజుల్లో ప్రతిపక్షాలకు సినిమా చూపిస్తాం: మంత్రి కేటీఆర్




ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. సమైక్య పాలనలో నగరంలో ఏడాదికి వారం పది రోజులు కర్ఫ్యూలు ఉండేవన్నారు. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు బాగున్నాయని చెప్పారు. పొరపాటు చేస్తే వందేండ్లు వెనక్కి వెళ్తుందన్నారు. కొందరు హైదరాబాద్‌లో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో ఇది 36వ ఫ్లై ఓవరని చెప్పారు. నూతన సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామన్నారు. అదేవిధంగా స్టీల్ బ్రిడ్జికి నాయిని నర్సింహా రెడ్డి పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. 2001 నుంచి ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నిలిచారని వెల్లడించారు. దశాబ్దాలుగా కార్మిక నాయకుడిగా, రాష్ట్ర తొలి హోంమంత్రిగా పనిచేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఇందిరా పార్కును అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత తమదని వెల్లడించారు. లోయర్ ట్యాంక్‌బండ్, అప్పర్ ట్యాంక్ బండ్‌ను కలిపి అద్భుతంగా మారుస్తామన్నారు. విశ్వనగరంగా హైదరాబాద్ ఎదగాలనే కలకు పునాది పడిందని చెప్పారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా మళ్లీ కూర్చోబెట్టాలన్నారు. రానున్న రోజుల్లో ప్రతిపక్షాలకు సినిమా చూపిస్తామని వెల్లడించారు.

## సచివాలయంలో గుడి, మసీదు, చర్చి..
# 25న ప్రారంభించనున్న కేసీఆర్



హైదరాబాద్ : సచివాలయంలో నూతనంగా నిర్మిస్తున్న గుడి, మసీదు, చర్చి పనులను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ మూడింటిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 25న ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారు.గుడి, మసీదు, చర్చిని అద్భుతంగా నిర్మించామని తెలిపారు. 2,300 గజాల స్థలంలో గుడి నిర్మాణం జరిగిందన్నారు. సర్వమత సౌభ్రాతృత్వం పరిఢవిల్లేలా ఈ ప్రార్థన మందిరాలు నిర్మితం అయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న దానికంటే అద్భుతంగా వీటిని నిర్మించామన్నారు. శివాలయం, పోచమ్మ, హనుమాన్, గణపతి ఆలయాలు ఉన్నాయి వాటి పనులు అన్ని పూర్తయ్యాయని పేర్కొన్నారు. దేవాలయానికి సంబంధించి విగ్రహాలను తిరుపతి నుంచి ప్రత్యేకంగా తీసుకొస్తున్నాం. యాగంతో ఈ ఆలయాలు ప్రారంభమవుతాయి. మసీదు, చర్చి కూడా ఆయా మత పెద్దల సమక్షంలో ప్రారంభించుకుంటామని ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# కసాయి తండ్రి చేతిలో కన్న కూతురు బలి...

## కన్నకూతురిని గొంతుకోసి చంపిన తండ్రి

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాద్ లో దారుణ ఘటన చోటుచేసుకుంది. తొమ్మిదేళ్ల కన్న కూతురిని ఓ తండ్రి కడతేర్చాడు. వివరాల్లోకెళితే.. చందానగర్ బీహెచ్ఈఎల్‌లోని జ్యోతి స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్న కూతురు మోక్షజ(9)ను తండ్రి చంద్రశేఖర్ కిరాతకంగా హత్య చేశాడు. కూతురిని స్కూల్ నుంచి మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన తండ్రి చంద్రశేఖర్.. బ్లేడ్‌తో గొంతుకోసి చంపేశాడు. ఆపై పాప మృతిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. పెద్దఅంబర్ పేట్ ఓఆర్ఆర్ వద్ద కారు ప్రమాదంతో హత్యోదంతం బయటపడింది.కొన్నాళ్లుగా భార్య హిమతో విడిపోయి దూరంగా ఉంటున్న నిందితుడు చంద్రశేఖర్.. మూడు రోజులకు ఒకసారి వచ్చి పాపను చూసి వెళ్తుంటాడు. నాలుగున్నర గంటల సమయంలో ఓఆర్ఆర్ పైకెక్కిన నిందితుడు చంద్రశేఖర్.. ఓఆర్ఆర్‌పై కారుతో డివైడర్‌ను ఢీ కొట్టి యాక్సిడెంట్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో అబ్దుల్లాపూర్‌మెట్‌లోని పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్పేట్ ఓఆర్ఆర్ వద్ద చంద్రశేఖర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం చేసిన తరువాత పాప మృతదేహాన్ని బంధువులకి అప్పగించారు.






బహుజనులారా... మేల్కొనండి...
• అల్ప సంఖ్యాకులైన అగ్రవర్ణాలు ఓటును అడుక్కుంటారు
• దయార్థ్ర హృదయులైన బహుజనులు వారికి ఓటేస్తారు
• అత్యధిక జనాభా గలిగిన బహుజనులు సమస్యలు తీర్చమని అగ్రవర్ణాలను అడుక్కుంటారు
• అధికారంలో ఉన్న అగ్రకుల నాయకులు వీటిని పెడచెవిన పెట్టి, ఏళ్ల కొద్ది సమస్యలను దాటవేస్తారు
• ఇదీ మన 75 సంవత్సరాల ప్రజాస్వామ్యం
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితిని బలపరచండి
అడుక్కునే సంస్కృతిని సమాధి చెయ్యండి
డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
చైర్మన్ & ఫౌండర్ స్నేహ గ్రూప్

# సర్వేల షాక్!

కామెర వెంకటస్వామి బ్యూరో రిపోర్టర్ మంచిర్యాల.

కేసిఆర్ పదేండ్ల పరిపాలనా తీరుపై తెలంగాణ ప్రజలు అసంతృప్తి తో ఉన్నారు.. రాష్ట్రంలో ఎన్ని అభివృద్ధి , సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా.. అవి బీఆర్ఎస్ పార్టీకీ హ్యాట్రిక్ విన్ అందించేలా కనిపించడం లేదు. సారు.. కారు .. సర్కారు ఇంక చాలు అని మెజారిటీ ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. ఒంటెద్దు పోకడలు, నీయంతల్లా వ్యవహరించిన బిఆర్ఎస్ నాయకుల తీరును ఎన్నికలముందు గుర్తు చేసుకుంటున్నారు . ఇంకా ఎన్నేండ్లు ఈ పాలన..? ఈ సారైనా పాలకులు మారాలని కోరుకుంటున్నట్లు ప్రజాభిప్రాయ సేకరణ వెల్లడైంది. హక్కుల కోసం ఉద్యమాలు చేసిన సందర్భాల్లో ఉద్యోగులు , ఇంతర అసంఘటిత రంగ కార్మికులు, ఆర్టీసీ కార్మికులు కేసిఆర్ మొండి వైఖరి వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారు. నేడు ఎన్నికల కానుకలుగా కేసిఆర్ ఈ మధ్యకాలంలో ప్రకటించిన పలు తాయిలాలు ఆయా రంగాల్లోని వారిని సంతృప్తి పరచడం లేదనేది స్పష్ట అవుతుంది. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, మళ్లీ ప్రజలంతా గులాబీ పార్టీకే పట్టం కడతారని బీ ఆర్ఎస్ నేతలు బలంగా నమ్ముతున్న నేపథ్యం లో నిర్వహించిన సర్వేల్లో ఫలితాలు భిన్నంగా రావడం షాక్ కు గురిచేస్తోంది. ఇటీవల ఒక ప్రముఖ మీడియా సంస్థ , న్యూఢిల్లీకి చెందిన ఏషియన్ మీడియా సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో పలు రకాల ఆసక్తికర విషయాలు వెల్లడ య్యాయి. ఈ సర్వే సంస్థలకు సమానంగా రాష్ట్ర ఇంటలిజెన్స్ నివేదిక కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. రెండింటిని బేరీజు వేసుకుంటే సర్వే రిపోర్ట్ సరైందేనని రాష్ట్ర ప్రభుత్వానికి నమ్మక తప్పని పరిస్థితి ఎదురవుతోంది. ఈ పోర్ట్స్ ఆధారంగా, గులాబీ బాస్ కేసీఆర్ కూడా తన అనుచర వర్గంతో కూడిన, ప్రైవేట్ సర్వే సంస్థలను రంగంలోకి దింపినట్లు సమాచారం.

**సర్వేలో అధికార పార్టీ పై అసంతృప్తి**

ఢిల్లీకి చెందిన ఏషియన్ మీడియా నిర్వహించిన సర్వేలో 500 మంది పాల్గొన్నారు. ఒక్కో ఉమ్మడి జిల్లాకు 50 మంది చొప్పున జూలై మొదటి వారం నుంచి 20వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించాయి. ఈ సర్వేలో 3 విభాగాలు గా విభజించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మొదటగా యువత. రెండవది మధ్యతరగతి వయస్సు 40 నుంచి 65 వరకు, మూడవదిగా 65 నుంచి పెనసుఅందుకునే వయస్సు వారిని పలు రకాల ప్రశ్నల తో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో యువతతో పాటు ఉద్యోగస్తులు, మధ్య వయస్సు గల వారు. పూర్తిగా అధికార బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా సమాధానాలు ఇచ్చారు. కొంతమంది పెన్షనర్లు మాత్రం బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మాట్లాడారు. విద్యాధికులైన మరికొంత మంది పెన్షనర్లు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంపై పూర్తిస్థాయిలో పెదవి విరిచారు. అన్ని రకాల వస్తువుల పై ధరలు పెంచి, ముక్కు పిండి వసూలు చేసిన ఆదాయాన్ని మళ్లీ పింఛన్ల రూపంలో అందించడం ఏమంత గొప్ప కాదని వెల్లడించారు. ఇలా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సర్వే సంస్థలు పరిగణలోకి తీసుకున్నాయి.

## ఓయూ డాక్టరేట్ పొందిన బోయిన్ పల్లి సత్యవతికి ఘన సన్మానం ...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం బోయిన్ పల్లి సత్యవతికి ఓయూ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సమితి జాతీయ అద్యక్షులు డాక్టర్. భద్ర అధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కాశిం , ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ రావు, పాటల పూదోట ఏపురి సోమన్న పాల్గొని ప్రసంగించారు. మలిదశ తెలంగాణ ఉద్యమ కారిణి, పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి సత్యవతి ఆంగ్ల సాహిత్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను పొందడం అభినందనీయమని అన్నారు. ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ వెనకబడిన పాలమూరు జిల్లా నుండి ఉస్మానియా యూనివర్శిటీ వరకు వచ్చి విప్లవ విద్యార్థి సంఘం లో పని చేయడం సమాజం కోసం పాటు పడడం, ఆదర్శమైన జీవితంను కొనసాగించడం గొప్ప విషయం అన్నారు . జార్జ్ రెడ్డి,జంపాల ప్రసాద్ వారసత్వంలో నిజాయితీగా పని చేసింది సత్యవతి అన్నారు. ఈ దేశంలో సావిత్రీ బాయ్ పూలే టీచర్ అవ్వక పోయిఉంటే మహిళకు అవకాశాలు వచ్చేవి కావన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆమెకి బహుమతిగా ఇచ్చారు. డాక్టర్. కొండా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో సత్య అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిందని వేలాది సదస్సుల్లో పాల్గొని విద్యార్థులను, ప్రజలను చైతన్య పరిచి వారిని తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేశారనీ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్ర సాధనలో భాగమయ్యిందన్నారు. ఈ క్రమంలోనే సత్య అనేక కేసులు, నిర్బంధాలు ఎదురు కున్న ఎక్కడ వెనక అడుగు వేయలేదన్నారు. ఎన్ని ఉద్యమాలు చేసిన చదువును నిర్లక్ష్యం చేయకుండా డాక్టరేటు పొందడం గొప్ప విషయంగా కొనియాడారు. పాటల పూదోట ఏపూరి సోమన్న మాట్లాడుతు మంచి విలువలతో కూడిన రాజకీయాలను చేసి ప్రజలకి అతి దగ్గరగా అయిన సత్య, గౌతంలకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ నాయక్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్,బోయా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గోపి, సావిత్రీ బాయ్ పులే ఫౌండేషన్ కార్యదర్శి పరమేశ్వరి, విజయ హేల్త్ ఫుడ్ ఎండీ విజయ, ఉస్మానియ యూనివర్శిటీ పరిశోధక విద్యార్థులు తిరుపతి, విష్ణు, రమణ ఆంజనేయులు, శ్రీనివాసు, ముత్యం, రాము, ప్రశాంత్, రాజేష్ వై ఎస్ ఆర్ టి పి ముషీరాబాద్ కో ఆర్డినేటర్. ఆకుల ప్రవీణ్ మరియుసత్యవతీతండ్రి రంగారావు,కుటుంబ సభ్యులు, స్నేహితులు ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఆల్ ఇండియా రిటైర్డ్ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ఎల్‌బీనగర్‌లోని చిత్రలేఅవుట్ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వివిధ కార్యక్రమాలపై చర్చించింది. కోల్‌కతా,వెస్ట్ బెంగాల్ లో జరగనున్న అఖిల భారత సమావేశానికి ప్రతినిధులను ఎన్నుకోవడం, ఖాళీగా ఉన్న ఆఫీస్ బేరర్స్ పోస్టుల భర్తీ వంటి విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించారు ..ఈ సమావేశానికి సర్కిల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ నెర్రెళ్ల కోటేశ్వర్ రావు,సర్కిల్ సెక్రటరీ కామ్రేడ్ ఎస్.మహేష్ ,హైదరాబాద్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ సి.నర్సిములు ,హైదరాబాద్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ పి.సత్యనారాయణ ,ఆల్ ఇండియా సహాయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె. జైరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సౌత్ కామ్రేడ్ కె. దక్షిణామూర్తి ,లక్ష్మయ్య, సాంబశివరావు , జనార్ధన్ ,శివాజీ,రాజేశ్వర్ రావు,విద్యాసాగర్ లతో పాటు 65మంది సభ్యులు పాల్గొన్నారు.స్వామి దాస్ ధన్యవాదాలతో ఈ కార్యక్రమం ముగిసింది..

## కౌటికె విఠల్‌కు అరుదైన గౌరవం

ఫ్లాగ్ ఫుట్‌బాల్ ఇండియన్ టీంకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాద్ వాస్తవ్యులు ఎల్ ఐ సి లో నెంబర్ వన్ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్సు అడ్వైజర్ అయిన కౌటికె విఠల్‌కు అరుదైన గౌరవం లభించింది. అమెరికన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రమోట్ చేస్తున్న ఫ్లాగ్ ఫుట్‌బాల్ టీమ్ఇండియా కు ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారని అమెరికన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీఈఓ డాక్టర్ సందీప్ చౌదరి వెల్లడించారు. విఠల్ ఈ నెల 20న నగరంలో జరగనున్న నేషనల్ చాంపియన్‌షిప్‌కు చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారు. మలేషియాలో ఈ ఏడాది అక్టోబర్ 23 నుంచి జరగనున్న ఆసియన్ చాంపియన్ షిప్‌లో ఇండియన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ టీంకు ప్రత్యేక అతిథిగా, బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. నెదర్లాండ్స్‌లో ఈ ఏడాది నవంబర్–డిసెంబర్ మాసాల్లో జరగనున్న అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లో ఇండియన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ టీంకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ఆయన ఇటీవల నియామక పత్రాన్ని అందుకున్నారు.

### శంకరపట్నంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

శంకరపట్నం ఆగస్టు 19 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నంలో ఘనంగా



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు చౌడమల్ల సంపత్ ఆధ్వర్యంలో శనివారం మార్కెట్ యార్డులో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ధోనికల రాజయ్య, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, నర్సింగోజి మనోచారి, గౌరవ సలహాదారు గాజుల స్వామి, ప్రధాన కార్యదర్శి బొంగోని కుమార్, కోశాధికారి పాంద్రాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మొలుగూరి రమేష్, ప్రచార కార్యదర్శి ఎండి అజీమ్, నాయకులు కుమార్ రవీందర్, తో పాటు వివిధ గ్రామాల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ బంద్ - బెల్ట్ షాప్ ప్రారంభం

## వెంకట గాయత్రి మెడికల్ షాప్ పై సర్పంచ్ దౌర్జన్యం

## సర్పంచి తీరుపై పాలకవర్గం అధికారులకు ఫిర్యాదు





బోనకల్, ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి: రాజకీయ కక్షలతో వెంకట గాయత్రి మెడికల్ షాపుపై సర్పంచ్ అతని కుమారుడు దౌర్జన్యం చేసి ప్రజలకు ఉపయోగపడే షాపును మూయించాడని, సర్పంచ్ మాత్రం పశువులు ఆసుపత్రి వద్ద అక్రమ నిర్మాణం చేసి బెల్టు షాపును ప్రారంభించడం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం, ఎంపీటీసీ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో జరిగింది. గ్రామ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య పాలకవర్గం సభ్యులు పొన్నం రాంబాబు, చింతలచెరువు కళావతి, పసుపులేటి పద్మ, దువ్వల నాగేంద్ర, షేక్ మస్తాన్ బి, రాచబంటి రుక్మిణి లక్ష్మీపురం ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామంలో వెంకట గాయత్రి మెడికల్ షాపు పై జులై 24న గోవిందాపురం ఎల్ సర్పంచ్ ఉమ్మనేని బాబు ఆయన కుమారుడు ఉమ్మనేని రమేష్ రాజకీయ కక్షలతో దౌర్జన్యం చేశారు. మెడికల్ షాప్ బంద్ చేయాలని లేకపోతే తామే బంద్ చేయిస్తామని బెదిరించారు. ఆ మేరకు ఆ విధంగా జిల్లా ఔషధ నియంత్రణ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేశారు. ఆ ఫిర్యాదులు ఆధారంగా జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు ఇటీవల మెడికల్ షాపులో తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో ఎటువంటి అవకతవకలు లేవని అధికారులు నిర్ధారించారు. ఆ తర్వాత సర్పంచ్ జిల్లా అధికారుల వద్దకు వెళ్లి మెడికల్ షాపును మూసి వేయించాలని అధికారులను బెదిరించారు. దీంతో అధికారులు భయపడి వెంకట గాయత్రి మెడికల్ షాపును మూసివేశారు. గ్రామ ప్రజలు మెడికల్ షాపు మూసి వేయించడం వలన గ్రామంలో మెడికల్ షాపు లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే షాపును తిరిగి ప్రారంభించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీంతో జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు ఇటీవల షాపును తెరిపించేందుకు గోవిందాపురం ఎల్ గ్రామం వచ్చారు. దీంతో సర్పంచ్ బాబు అతను కుమారుడు రమేష్ అధికారులను అడ్డుకొని బెదిరించారు. దీంతో వారు చేసేది ఏమీ లేక వెళ్లిపోయారు. అయితే ఇది ఇలా ఉండగా గ్రామంలోనే పశువుల ఆసుపత్రి గోడలపై అక్రమంగా సర్పంచ్ గది నిర్మించాడని తాము జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా పశువుల ఆసుపత్రి వద్ద నిర్మించిన గదిలో సర్పంచ్ ఉమ్మనేని బాబు స్వయంగా బెల్టు షాపును ప్రారంభించాడని ఇదే విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు కూడా తాము ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజలందరుకు ఉపయోగపడే మెడికల్ షాపును బందు చేయించిన సర్పంచ్ పేద ప్రజల కుటుంబాలను నాశనం చేసే బెల్టు షాపును ప్రారంభించడం సరైనది కాదని విమర్శించారు. ప్రజలకు మెడికల్ షాప్ అవసరమా బెల్ట్ షాప్ అవసరమా అని వారు ప్రశ్నించారు. రాజకీయ కక్షలతోనే వారు తమకు ప్రత్యర్థులుగా ఉన్న వారిపై అక్రమంగా, దౌర్జన్యంగా, రాజకీయ దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలందరికీ ఉపయోగపడే మెడికల్ షాపును బందు చేయించి అదే సర్పంచ్ బెల్ట్ షాపును ప్రారంభించడాన్ని ప్రజలందరూ అధికారులు వాస్తవాలు గమనించాలని కోరారు. పశువుల ఆసుపత్రికి మసీదు మధ్యలో అక్రమంగా నిర్మించిన గదిలో బెల్టు షాపు వ్యాపారాన్ని స్వయంగా సర్పంచి ప్రారంభించి నడిపిస్తున్నారని ఆరోపించారు. దీనివలన గ్రామ ప్రజలు ఆ ప్రాంతం వైపు నుంచి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి అక్రమంగా పశువుల ఆసుపత్రి పై నిర్మించిన బెల్ట్ షాపును తొలగించి ప్రజలందరికీ ఉపయోగపడే మెడికల్ షాపును ప్రారంభించాలని వారు జిల్లా అధికారులను కోరారు.

# చేవెళ్లలో గడపగడపకు కాంగ్రెస్



చేవెళ్ల ఆగస్టు19, (ప్రజాపాలన): జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గడప గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమాన్నిశనివారం చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ కాలనీ మరియు భగత్ సింగ్ కాలనీలో చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి చేవెళ్ల మండల యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ హర్పిత్ చౌహాన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ అమరవీరుల కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం లేదా 25000 వేలు నెలవారి గౌరవ పెన్షన్, ఏకకాలంలో రైతులకు రెండు లక్షలు రుణమాఫీ,చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకం ద్వారా భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరానికి రూ15000 వేలు మరియు భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి రూ 12,000 వేలు, రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం రైతు బీమా పథకాన్ని అందిస్తుందని తెలిపారు . రూ 500 వందలకే వంట గ్యాస్ సిలిండర్, అందిస్తుందని అన్నారుఏడాదికీ 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రూ 4000 వేలు నిరుద్యోగ భృతి సెంట్రలైజేడ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్. యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళలకు రూ 10 లక్షల వడ్డీ లేని రుణం ప్రత్యేక గల్పు విభాగ ఏర్పాటుచేసి యువ మహిళ సాదాకాతలో భాగంగా 18 సంవత్సరాలు పైబడిన చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లులను అందజేస్తుందని, చేవెళ్లలో ఈనెల 26 తేదీన జరగబోయే ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ సభకు గ్రామ ప్రజలందరూ వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జ్ చైతన్య కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కృష్ణంరాజు, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దేవర సమతా రెడ్డి,చేవెళ్ల చేవెళ్ల మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పెంటయ్య గౌడ్, స్థానిక మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, గజ్జల యాదగిరి ఎంపీటీసీ లు గుండాల రాములు, వెంకటేష్ బాబు, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మహిళా వైస్ ప్రెసిడెంట్ ఉప్పరి స్వరూప, హౌసుల పుష్పలత, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మహిళా జనరల్ సెక్రెటరీ గుడిపల్లి గీత, ఓబీసెల్ ప్రెసిడెంట్ సూర్యాపేట్ శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ మిత్రులు సుశాంత్,తరుణ్,జైనా రామ్ రెడ్డి,కావలి తిరుపతి,అల్లాడ హరీశ్వర్ రెడ్డి,కమ్మేట విష్ణువర్ధన్ గౌడ్, మల్లేష్,బి శ్రీనివాస్, బండారి టిల్లు, ఆయా కాలనీ వాసులు నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో రైతులకు 50% సబ్సిడీపై ట్రాక్టర్ల పంపిణీ



అశ్వారావుపేట ప్రజా పాలన (ప్రతినిధి) అశ్వారావుపేట లో జంగారెడ్డిగూడెం రూట్ లో ఉన్నటువంటి గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు ట్రాక్టర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామీణ అభివృద్ధి సంఘం చైర్మన్ గజ్జల విగ్నేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ రాజు ల ఆధ్వర్యంలో సభ్యులుగా ఉన్నటువంటి రైతులకు 50% సబ్సిడీపై ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ అవకాశాన్ని సభ్యులుగా ఉన్నటువంటి అశ్వారావుపేట నియోజకవర్గ రైతులు వినియోగించుకోవాలన్నారు. అలాగే వచ్చే నెలలో దసరాకి ఇంకో పదిమంది రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సబ్సిడీపై ఇదివరకే డబుల్ బ్యాటరీ స్ప్రేయర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట రాడ్స్ సీఈవో మడివి నాగరాజు, మార్కెటింగ్ మేనేజర్ జి, సుబ్బారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం**



బోనకల్, ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు గ్రామ గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సత్యం మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సేవలను అతని విరోచిత పోరాటాలను మన గౌడ బిడ్డగా తను చేసిన ఎన్నో పోరాటాలను యువకులకు తెలియజేశారు. సర్దార్ సర్వాయి పాపన్నను స్ఫూర్తిగా తీసుకొని యువకులు ముందుకు వెళ్లాలని తెలియజేశారు. గౌడ సోదరులంతా కలిసి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని గీత కార్మిక సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు, మంద రామారావు, మరీదు బరకయ్య, మరీదు వెంకయ్య ,మరీదు నాగభూషణం ,మరీదు వెంకటరావు, మరీదు వీరబాబు, మరీదు రోశయ్య ,నర్సింగుల నరేష్, మరీదు హరికృష్ణ, బండి గోపి ,గుడిద రామారావు, యువకులు గీత కార్మిక సభ్యులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం స్కూలును సందర్శించిన డీఈవో సోమశేఖర్ శర్మ..



తల్లాడ, ఆగస్టు 19 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్నటువంటి తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని విలువైన సూచనలు చేశారు. 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం జీవశాస్త్ర బోధనను పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తున్న 9 వ తరగతి తెలుగు మీడియం దివ్యాంగ విద్యార్థి గొడ్ల నిఖిల్ ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల వాతావరణం మరియు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు యొక్క పనితీరుపై సంతృప్తివ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నిమ్మకంటి దామోదర్ ప్రసాద్ మరియు చాలా ప్రధానోపాధ్యాయులు బి రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ..



తల్లాడ ఆగస్టు 19 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ కేంద్రంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి , ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ఎండీ అల్తోఫ్,ఎస్సై సురేష్ ఫోటోగ్రాఫర్స్, రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ప్రశాంత్ చెర్రీ, వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి, కోశాధికారీ ఆసిఫ్, గుమ్మ నరేష్, గుమ్మ రామకృష్ణ ,గురజాల నారాయణరావు, ఓంకార్ పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా



మేడిపల్లి, ఆగస్టు19 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ మున్సిపల్ సర్కిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కార్మికులకు జీతాలు పెంచాలని, భీమా, ఇతర మౌ ళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కార్మికులు 2వ రోజు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి:ఫోటో ఒక మధుర స్మృతి అని, గడచిన జ్ఞాపకాల తీపి గుర్తని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఫోటోగ్రఫీ డే కార్యక్రమంలో చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను చింత ప్రభాకర్, కలెక్టర్ శరత్ లు ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ మాట్లాడుతూ... ఫోటో ఒక తీపి జ్ఞాపకమని, నేడు సాంకేతికత పెరిగి, సెల్ ఫోన్లలో ఫోటోలు తీయడం జరుగుతుందని,దాంతో కొంతవరకు ఫోటోగ్రాఫర్ల పరిస్థితి ఇబ్బందిగా మారిందన్నారు. ఫోటోగ్రాఫర్లు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ ఒక్క ఫోటో వేయి భావాలను పలికిస్తుందని, ఏ కార్యక్రమాల్లోనైనా ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఉంటేనే హుషారుగా ఉంటుందన్నారు. ప్రతి ఈవెంట్ కు ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కావాలని కోరుకుంటామని, ఆ సంస్కృతి ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. ఇది అంతం కాదని, ఆరంభం మాత్రమే నన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న వారు ముందుకు వెళ్తుంటారని పేర్కొన్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. అంతకుముందు చాయా చిత్ర ప్రదర్శనను అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు తిలకించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, డి పి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ఆరీఫ్, ఉపాధ్యక్షుడు మురళి, సెక్రెటరీ సత్యనారాయణ, బీరయ్య యాదవ్, ఆత్మకూర్ నగేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా లక్ష్మికి నివాళులర్పించిన కొండూరు సుధాకర్..



తల్లాడ, ఆగస్టు 19 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలం మాల్సూర్ తండా గ్రామానికి చెందిన భూక్యా లక్ష్మి శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ హుసైన్ నాయక్, మాజీ ఎంపీటీసీ బానోత్ కృష్ణ,ధర్మాసొత్తు లచ్చిరాం, మాగంటి శ్రీను,భూక్య రామారావు, భూక్యా కృష్ణ,మాలోత్ రామ, బానోతు సుమన్, చిట్టీ బాబు వెంగళ సురేష్,ఎక్కిరాల ప్రభాకర్, ముల్లంగి రమేష్ పాల్గొన్నారు.

## జీ20 సదస్సు మణిపూర్‌లో ఎందుకు నిర్వహించరు?: అఖిలేష్ యాదవ్



లక్నో: 'జీ20 సదస్సును మణిపూర్‌లో ఎందుకు నిర్వహించరు?' అని ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. అల్లర్లతో అట్టుకుతున్న మణిపూర్‌లో పరిస్థితి బాగానే ఉందన్న కేంద్ర ప్రభుత్వాన్ని ఈ మేరకు ఆయన నిలదీశారు. జీ 20 సమ్మిట్‌పై ఒక వార్తా ఛానెల్ నిర్వహించిన చర్చలో అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై మండిపడ్డారు. జీ 20 కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. అలాంటప్పుడు ఈ కార్యక్రమాలకు ఆ పార్టీనే స్పాన్సర్ చేయాలని అన్నారు. ప్రభుత్వం, పన్ను చెల్లింపుదారులు ఎందుకు స్పాన్సర్ చేయాలి? అని ప్రశ్నించారు. కాగా, మణిపూర్ పరిస్థితిపైనా అఖిలేష్ మాట్లాడారు. అక్కడ అంతా బాగానే ఉందని కేంద్ర ప్రభుత్వం చెబుతోందని, అలాంటప్పుడు జీ 20 ఈవెంట్‌ను మణిపూర్‌లో ఎందుకు నిర్వహించరు? అని కేంద్రాన్ని నిలదీశారు.

## లడఖ్‌లో ఘోర ప్రమాదం..

### లోయలోకి దూసుకెళ్లిన ఆర్మీ వాహనం..

### తొమ్మిది సైనికుల వీరమరణం..!

లడఖ్ : లేహ్‌లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఆర్మీ సైనికులు వెళ్తున్న వాహనం ప్రమాదవశాత్తు లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో తొమ్మిది మంది సైనికులు వీరమణం పొందారని ఆర్మీ అధికారులు తెలిపారు. అయితే, దక్షిణ లడఖ్‌లోని నియోమాలోని ఖేరి వద్ద శనివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఘటనలో మరికొంత మంది సైనికులు గాయపడ్డారు. మృతుల్లో ఎనిమిది మంది సైనికులతో పాటు ఓ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ ఉన్నారు. ట్రక్కు కరూ నుంచి గ్యారీసన్ నుంచి లేహ్ సమీపంలోకి క్యారీకి వెళ్తున్న సమయంలో లోయలో పడిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో 34 మంది వరకు సిబ్బంది ఉన్నట్లు తెలుస్తున్నది.

## ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విస్తృత సమావేశాలు



బోనకల్ ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేసి అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిఎల్పీ నాయకులూ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మండలంలో పలు గ్రామాల్లో ఈ నెల 19వ తేది నుంచి 29వ తేది వరకు ప్రతి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనీ పార్టీ కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేయనున్నట్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తూ లి"హస్తం మన నేస్తం"లి అంటూ ప్రజలకు సుపరిపాలన అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రతీ పేదవాడికి పథకాలు అందుతాయని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఓటమి భయంతో ప్రజలకు పథకాలను ఎరవేస్తూ జిమ్మిక్కులు చేయాలనుకుంటున్న నాయకులకు సరైన రీతిలో కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో గుణపాఠం చెప్పేందుకు కార్యకర్తలను సమాయత్తం చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలోని ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు.

## షర్మిలను హౌజ్ అరెస్ట్ చేయడం సరికాదు

**వైయస్సార్ టిడిపి మండల నాయకులు ఇరుగు జ్ఞానేష్**



బోనకల్, ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజా సమస్యలపై తెలుసుకొనేందుకు వెళుతున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ ను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేయటం సరికాదని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల నాయకులు ఇరుగు జానేసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల్ నియోజకవర్గం తీగుల్ గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు షర్మిలమ్మ పర్యటించబోతుంటే పోలీసులు అడ్డుకొని హౌజ్ అరెస్ట్ చేయడం అన్యాయమని, షర్మిలమ్మకు వస్తున్న ఆదరణ ను చూసి ప్రభుత్వం వారు ఓర్వలేక పోతున్నారనీ, బిఆర్ ఎస్ సర్కార్ రోజురోజుకు ప్రజావ్యతిరేక విధానాలతో పరిపాలన కొనసాగిస్తుందన్నారనీ, ప్రజల సొమ్మును సంక్షేమ పథకాల రూపంలో అధికార పార్టీ నేతలు జేబులు నింపుకుంటున్నారనీ ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పాలన ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారనీ, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 20, ఆగష్టు 2023

# విషపు రాజకీయాల విన్యాసం !

మోడీ తన పంద్రాగస్టు ప్రసంగం ప్రారంభం నుండీ మణిపూర్ పరిస్థితులనే ప్రస్తావిస్తూ వచ్చారు. అయితే ఆయన చెప్పిన విషయాలు మణిపూర్ ప్రజలను, దేశంలోని ఇతర ప్రజలను నిరాశపరిచాయి. అక్కడ ఘర్షణలు ఎలా చెలరేగాయి, మరణాలు ఎలా సంభవించాయి, మహిళలను ఎలా అవమానించారు అన్న అంశాలపై ఆయన పైపైన మాట్లాడారు. జాతుల ఘర్షణ చెలరేగడానికి బాధ్యుడు, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను దీనికంతటికీ జవాబుదారీగా చేయలేదు. వాస్తవానికి అత్యంత ఘోరమైన లైంగిక నేరాల్లోని బాధితులకు న్యాయం చేయడం గురించి ఒక్క మాట కూడా లేదు. అలాగే ఈ సున్నితమైన ఈశాన్య ప్రాంత రాష్ట్రం ఏ రీతిన జాతుల ఘర్షణలు, అల్లర్ల ఊబిలోకి కూరుకుపోయిందో వివరించనూ లేదు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎర్రకోట వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం...గత కొన్నేళ్ళుగా ఆయన చేస్తూ వచ్చిన స్వాతంత్ర్య దినోత్సవాల ప్రసంగాల మాదిరిగానే మూస పద్ధతిలో సాగిపోయింది. 2014 నుండి భారతదేశం అన్ని రంగాల్లో ఎలా అద్భుతంగా పురోగతి సాధించిందో ప్రధాని మోడీ చెప్పుకున్న గొప్పలే ఆ ప్రసంగంలో వున్నాయి. ముస్లిం పాలనతో ప్రారంభమై బ్రిటీష్ పాలనతో ముగిసిన వెయ్యి సంవత్సరాల బానిస పాలనతో పోలుస్తూ అమృత కాలం కూడా వెయ్యి సంవత్సరాలు వుండాలని తాము ఎదురు చూస్తున్నామంటూ మోడీ పేర్కొన్నారు. అదొక్కటే ఈ ఏడాది ప్రసంగంలో కొత్త అంశంగా వుంది. ఇకపోతే సర్వసాధారణంగా ఎప్పుడూ వుండే మాదిరిగానే వివిధ రంగాల్లో ప్రభుత్వం సాధించిన విజయాల పట్టికతో ప్రసంగం నిండిపోయింది. ప్రధానిగా తాను పోషించిన కీలక పాత్ర మీదే మోడీ ప్రధానంగా దృష్టి సారించారు.

ఆ ప్రగల్భాలతో కూడిన ప్రసంగాలను విమర్శనాత్మక దృష్టితో చూస్తూ, ప్రతి ఒక్క దాన్ని వాస్తవికతలతో సరిపోల్చడమనేది వృధా ప్రయాస అవుతుంది. గతంలోనూ ఇప్పుడు కూడా ఇటువంటి కీలకమైన, నిశిత పరిశీలనలు జరిగాయి. దీనికి బదులు, ప్రధాని ప్రసంగంలోని రాజకీయ కోణాలను పరిశీలించడం ఉపయుక్తంగా వుండగలదు. మోడీ తన పంద్రాగస్టు ప్రసంగం ప్రారంభం నుండీ మణిపూర్ పరిస్థితులనే ప్రస్తావిస్తూ వచ్చారు. అయితే ఆయన చెప్పిన విషయాలు మణిపూర్ ప్రజలను, దేశంలోని ఇతర ప్రజలను నిరాశపరిచాయి. అక్కడ ఘర్షణలు ఎలా చెలరేగాయి, మరణాలు ఎలా సంభవించాయి, మహిళలను ఎలా అవమానించారు అన్న అంశాలపై ఆయన పైపైన మాట్లాడారు. కానీ, గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో శాంతి నెలకొందన్నారు. శాంతిని నెలకొల్పి, సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఇక్కడ సందేశం స్పష్టంగా వుంది. జాతుల ఘర్షణ చెలరేగడానికి బాధ్యుడు, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను దీనికంతటికీ జవాబుదారీగా చేయలేదు. వాస్తవానికి అత్యంత ఘోరమైన లైంగిక నేరాల్లోని బాధితులకు న్యాయం చేయడం గురించి ఒక్క మాట కూడా లేదు. అలాగే ఈ సున్నితమైన ఈశాన్య ప్రాంత రాష్ట్రం ఏ రీతిన జాతుల ఘర్షణలు, అల్లర్ల ఊబిలోకి కూరుకుపోయిందో వివరించనూ లేదు. ఇక రాబోయే 2024 ఎన్నికల వల్ల మోడీ ప్రసంగంలోని రాజకీయాలకు రంగులద్దబడ్డాయి. గత స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల మాదిరిగా కాకుండా ప్రతిపక్షంపై పదునైన దాడి చేశారు. వారసత్వ రాజకీయాలు, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. తనకెంతో ఇష్టమైన అంశాన్ని ప్రస్తావిస్తూ, భారతీయ ప్రజాస్వామ్యంలో వారసత్వ పార్టీలన్నీ వ్యాధులు, వైకల్యాల వంటివని విమర్శించారు. అయితే, వారసత్వ రాజకీయాలపై ప్రధాని జరిపే తిరుగుబాటు ఒక వాస్తవాన్ని విస్మరించింది. బిజెపిలో మరింతమంది రాజకీయ వారసులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కీలక పదవులు చేపడుతున్నారన్నదే ఆ వాస్తవం. అవినీతిపై సుదీర్ఘంగా సాగిన ఆయన ప్రసంగం ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా దాడి చేసే మరో ఆయుధంగా మారింది. ప్రతిపక్ష నేతలపై అణచివేతకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఆయుధంగా వాడుతున్నారు. గత తొమ్మిదేళ్ళలో చోటు చేసుకున్న ఉన్నత స్థాయి అవినీతి రికార్డును, దాని పట్ల మోడీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మనం చూసినట్లైతే, అవినీతి అనేది కేవలం ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా వాడే ఆయుధమని స్పష్టంగా అర్ధమవుతోంది. రాఫెల్ ఒప్పందంలో కొట్టవచ్చినట్లు కనిపించే అవకతవకలను సమాధి చేయడం నుండి, హైవేల నిర్మాణంలోనూ, అలాగే పిఎంజెఎవై వంటి కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల అమలు వరకు విస్తృతంగా జరుగుతున్న అవినీతి గురించి కాగ్ తాజా నివేదిక బట్టబయలు చేసింది. బుజ్జగింపు రాజకీయాలపై ఆయన దాడి చేశారు, ఇది స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కొత్త అంశం, పైగా అరిష్ట సూచకం కూడా. ఇక్కడ బుజ్జగింపు అంటే మైనారిటీల బుజ్జగింపు. మోడీ అభిప్రాయం ప్రకారం, ఈ బుజ్జగింపు రాజకీయాలు జాతీయ స్వభావంపై చెరగని మచ్చ వేస్తున్నాయి, సామాజిక న్యాయానికి హాని కలిగిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితమే విస్తృతంగా ఘర్షణలు, మత హింస చెలరేగిన ను%ఎ%్కు కేవలం 70 కిలోమీటర్ల దూరంలో ఎర్రకోట బురుజులపై నుండి మాట్లాడుతున్న ప్రధాని మోడీ ఈ మైనారిటీ బుజ్జగింపు ధోరణిని ఖండిస్తున్నారు. ను%ఎ%్ల ఘర్షణల్లో హిందూత్వ గూండాల దాడులకు మియో ముస్లింలు బలయ్యారు. పైగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వారినే లక్ష్యంగా చేసుకుంది. మోడీకి సంబంధించినంత వరకు, ముస్లింల ఇళ్ళను, దుకాణాలను ప్రభుత్వం కూలగొడుతున్న సమయంలో ... మైనారిటీ బుజ్జగింపు ధోరణిని నిరసిస్తూ మాట్లాడటమంటే...లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మతోన్మాద ధోరణులను రెచ్చగొట్టడమన్నది వారి ఎజెండాలో వుందనడానికి స్పష్టమైన సంకేతంగా వుంది. మొత్తమ్మీద, నరేంద్ర మోడీ పదవ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ కూటమి విషపు రాజకీయాల విన్యాసంగా వుంది.

# ఉపాధి నైపుణ్యం నిల్ - ఓట్లు తెచ్చే విద్వేషం ఫుల్

ఈ మధ్య రెండు అంశాలపై వార్తలు వచ్చాయి. ఒకటి దేశంలో నిపుణులైన కార్మికుల లేమి గురించి ఒక నివేదిక వెలువడింది. నైపుణ్య శిక్షణ పేరుతో చేసిన హడావుడి ఎలా విఫలమైందో అంతకు ముందే విశ్లేషణలు వచ్చాయి. విద్వేష ప్రసంగాల మీద నమోదైన కేసుల గురించి ఒక కమిటీని ఆగస్టు 18 లోగా ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. విద్వేష ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన యంత్రాంగం కొన్ని చోట్ల పని చేయటం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు విన్నవించింది. రెండింటిలోనూ కేంద్ర వైఫల్యం స్పష్టమైంది. నిజానికి సుప్రీం కోర్టు ఆదేశం మోడీ సర్కార్‌ను పరోక్షంగా అభిశంసించటం తప్ప వేరు కాదు. నైపుణ్య మెరుగుదల కోసం ఎన్నో పథకాలు, ఏకంగా మంత్రినే ఏర్పాటు చేసిన ఘనత తమదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. ఇతర పథకాలు, ప్రకటనల మాదిరే ఇది కూడా ఎలాంటి ఫలితాలను ఇవ్వలేదు. 2023 ఆగస్టు రెండవ వారంలో స్కిల్ ఫైనాన్సింగ్ రిపోర్టు 2023 కొన్ని అంశాలను వెల్లడించింది. దేశంలోని 78 శాతం మంది యువతరానికి అభ్యాససిద్ధమైన నైపుణ్యాలు లేవు. జనాభాలో 15–24 సంవత్సరాల యువత 25.4 కోట్ల మంది ఉన్నారు. ఉపాధికి అవసరమైన ఉన్నత నైపుణ్యాలు కలిగిన వారు కేవలం 46.2 శాతం మందే ఉన్నారు. మొత్తం మీద నైపుణ్యాల ర్యాంకులో మన దేశం ప్రపంచంలో 60వ స్థానంలో ఉంది. 2015 వరకు మన దేశంలోని కార్మికుల్లో 4.7 శాతమే నైపుణ్య శిక్షణ పొందగా దక్షిణ కొరియాలో 90, జపాన్‌లో 80, బ్రిటన్‌లో 68, అమెరికాలో 52 శాతం ఉన్నారు. మన దేశంలో శిక్షణ పెద్ద ఎత్తున అవసరం గనుక నిధుల కేటాయింపు పెద్ద ఎత్తున పెంచాల్సి ఉంటుందని కూడా సదరు నివేదిక సలహా ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తన తొలి పార్లమెంటు ప్రసంగంలో ఏడు సార్లు యువత అనే పదాన్ని ఉచ్చరించారు తప్ప ఒక్కసారి కూడా నైపుణ్యం గురించి చెప్పలేదు (అది మోడీ సర్కార్ రాసి ఇచ్చిన ప్రసంగమే). 2023 బడ్జెట్‌లో ప్రకటించిన నైపుణ్య శిక్షణ పథకాలు వాస్తవ రూపం ధరించాలంటే సంవత్సరాలు పడుతుంది. లోక్‌సభలో 2022 మార్చి 14న ఒక ప్రశ్నకు ఇచ్చిన సమాధానం ప్రకారం పిఎంకెవివై 1.0 కింద 18.04 లక్షల మంది నమోదై శిక్షణ పొందగా వారిలో 13.32 లక్షల మందికి నైపుణ్య సర్టిఫికెట్లు ఇచ్చారు. వారిలో కేవలం 2.53 లక్షల మందికే లేదా 19 శాతం మందికి మాత్రమే ఉపాధి దొరికింది. పిఎంకెవివై 3.0 ప్రకారం స్థానిక అవసరాలకు అనుగుణ్యంగా నైపుణ్యం ఇవ్వాలని నిర్ణయించారు, తమిళనాడు వంటి పారిశ్రామిక రాష్ట్రంలో కూడా మొత్తంగా అది విఫలమైంది. పిఎంకెవివై 3.0లో 4.98 లక్షల మంది నమోదు చేసుకోగా 4.45 లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. వారిలో 1.72 లక్షల మంది సర్టిఫికెట్లను పొందారు. వారిలో కేవలం 15,450 మందికి మాత్రమే ఉపాధి దొరికింది. పిఎంకెవివై 1.0లో 12,218 నైపుణ్య శిక్షణ కేంద్రాలుండగా, 2.0 నాటికి 9,030 కేంద్రాలు, 3.0లో కేవలం 683 మాత్రమే ఉన్నాయి. ఇదీ ఆ విశ్లేషణ సారం. యువ భారతం అని, తగినంత మంది పని చేసే వారున్నారని గొప్పలు చెప్పుకుంటే చాలదు. ఏటా కోటి మంది కొత్తగా పని కోసం వస్తున్నారు. ఏటికేడు కొత్త సాంకేతికతలు ముందుకు వస్తున్నాయి. దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తే తప్ప ప్రయోజనం ఉండదు. ప్రయివేటు రంగం ఆ బాధ్యత తీసుకొనేందుకు ముందుకు వచ్చిన దాఖలాలు లేవు. గతేడాది జూన్‌లో భారత్ కోసం కృత్రిమ మేథ అనే ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది.




పాతిక లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఏ దేశానికైనా నిపుణులైన కార్మికులు అవసరం. అది వారి జీవన పరిస్థితులను మెరుగుపరుస్తుంది. అమెరికా మీడియా యుఎస్ న్యూస్ 2022 సెప్టెంబరులో 85 దేశాల పరిస్థితుల మీద సర్వే చేసి జాబితాను ప్రకటించింది. కార్మిక నైపుణ్యంలో జపాన్, దక్షిణ కొరియా తరువాత చైనా మూడవ స్థానంలో ఉంది. మన దేశం ఇరవై ఒకటవ స్థానంలో ఉంది. మొత్తం మీద అన్ని రకాల నైపుణ్యాల్లో చైనా 17వ దేశం కాగా మనం 31వ స్థానంలో ఉన్నాం. ఏ దేశమైనా నైపుణ్యం పెంచటమే కాదు, పరిశోధన–అభివృద్ధికి భారీ మొత్తాలను ఖర్చు చేయాల్సి ఉంది. మన దేశంలో ఆ రెండూ లేవు. మరి మనం ఎక్కడున్నాం, ఏం చేస్తున్నాం అన్నది ప్రశ్న. చేసేందుకు ఉపాధి లేక, ఉపాధికి అవసరమైన నైపుణ్యం లేక నామమాత్రపు వేతనాలతో పని చేసే యువతను తప్పు దారి పట్టించటానికి అనువైన పరిస్థితులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. దానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం వైపు చూడకుండా ఆవు పేడ, మూత్రంలో ఉన్న బంగారాన్ని వెలికి తీస్తే ధనిక దేశంగా మారతాం అనే ఆలోచనలో ఇంకా ఉన్నామంటే అతిశయోక్తి కాదు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా... దేశంలో ఉన్న విద్వేష పూరిత వాతావరణం, ఉదంతాల గురించి సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఇటీవలి కాలంలో పదే పదే ఆందోళన వెల్లడిస్తున్నది. జాతి, మతం, పుట్టిన ప్రాంతం, నివాసం, భాష తదితర అంశాల ప్రాతిపదికన భిన్న పౌర సమూహాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టి సామరస్యతను దెబ్బతీసే శక్తులను అదుపు చేసేందుకు ఐపిసిలో కొన్ని సెక్షన్లు ఉన్నాయి. వాటిలో ఒకటైన 153 ఏ ప్రకారం నమోదు చేసిన కేసులు దేశంలో 2014–2020 కాలంలో 323 నుంచి 1,804కు పెరిగాయి. జాతీయ సమగ్రతను దెబ్బ తీసేందుకు పాల్పడేవారి మీద 153 బి సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తారు. ఇవి 13 నుంచి 82కు పెరిగాయి. తప్పుదారి పట్టించే, విద్వేషాన్ని, శతత్వాన్ని పెంచే సమాచారాన్ని వ్యాపింప చేయటం, ప్రకటనలు చేసే వారిని శిక్షించేందుకు ఉన్న సెక్షన్ 505 కేసులు 2017లో 257 ఉంటే 2020 నాటికి 1,527కు పెరిగాయి. రాష్ట్రాల్లో బిజెపి అధికారం ఉన్న చోట ఒక సామాజిక తరగతి మీద అసలు కేసులే నమోదు చేయటం లేదన్న విమర్శలున్న సంగతి తెలిసిందే. అందుకే బాధితులు లేదా ఎవరూ ఫిర్యాదు చేయకున్నా పోలీసులు తమంతట తాముగా కేసులు నమోదు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. దేశంలో తలెత్తుతున్న ఆందోళనకర పరిస్థితికి ఈ కేసులు, సుప్రీం కోర్టు ఆదేశాలు నిదర్శనం. 2022 అక్టోబరు 21న సుప్రీం కోర్టు చరిత్రలో ఒక కొత్త అధ్యాయం తోడైంది. న్యాయమూర్తులు కెఎం జోసెఫ్, హృషికేష్ రారు బెంచ్ "ఇది 21వ శతాబ్దం, మనం దేవుడిని ఎంతకు దిగజార్చాము? మనకు శాస్త్రీయ దృష్టి ఉండాలని ఆర్టికల్ 51వ చెబుతున్నది. మతం పేరుతో జరుగుతున్నదేమిటి? ఇది విషాదం" అని చెప్పింది. మతం తటస్థంగా ఉండే దేశంలో విద్వేష వాతావరణం ఉందంటూ సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. తాము చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన ఆదేశాలు ఇస్లాంకు వ్యతిరేకంగా చేసిన ద్వేషపూరిత ప్రసంగాలకు మాత్రమే పరిమితం కాదని, ఏ మతానికి వ్యతిరేకంగా ఎవరు చేసిన వాటికైనా వర్తిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ పోలీసు అధికారులు అలాంటి ద్వేష పూరిత ప్రసంగాలు ఏ మతం వారు చేసినప్పటికీ వాటి గురించి ఎవరూ ఫిర్యాదు చేసినా, చేయకున్నా స్వంతంగా కేసులు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. తమ ఆదేశాలు పాటించకుంటే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఆర్టికల్ 51(ఏ) ప్రకారం ప్రతి ఒక్కరూ మౌలిక విధుల్లో భాగంగా శాస్త్రీయ దృష్టి, మానవత్వం, పరిశీలన, సంస్కరణ దృక్పధాన్ని పాటించాలని, భారత్ ఒక లౌకిక దేశంగా రాజ్యాంగం ఆలోచించిందని, భిన్న మతాలు, కులాలకు చెందిన వారు సామరస్య పూర్వకంగా జీవించనట్లైతే సహోదరభావం ఉండదని కోర్టు పేర్కొన్నది. అత్యాచారాల కేసుల్లో శిక్షలు పడిన వారికి ఎలాంటి మినహాయింపులు ఇవ్వకూడదని చట్టం చేసింది కేంద్ర ప్రభుత్వం. తాను చేసిన చట్టాన్ని తానే ఉల్లంఘించింది. గుజరాత్‌లో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసి కుటుంబ సభ్యులను హత్య చేసిన కేసులో శిక్షలు అనుభవిస్తున్న పదకొండు మంది పెరోల్‌పై వెలుపలికి వచ్చినపుడు సత్ప్రవర్తనతో మెలిగారని చెబుతూ జీవిత కాల శిక్ష పడిన వారిని గుజరాత్ సర్కార్ విడుదల చేసింది. 2002లో గోద్రా రైలు సజీవదహనం, దానిలో కొందరు కరసేవకులు మరణించిన తరువాత జరిగిన మారణకాండలో ఈ దారుణం చోటు చేసుకుంది. బిజెపి పెద్దలు వారికి ఘనస్వాగతాలు పలికి స్వీట్లు పంచారు, వీరకుంకుమలు దిద్దారు. తమ 'ఘన'కార్యానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం ఉందని ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు నివేదించింది. బాధితులుగా ఉన్న తమను దీని గురించి సంప్రదించలేదని, విడుదల గురించి తమకు తెలుపలేదని బిల్కిస్ కుటుంబం పేర్కొన్నది. చిత్రం ఏమిటంటే ఈ నేరగాళ్లను గుజరాత్ ప్రభుత్వం ఆజాదీ కా అమృత మహోత్సవం పేరుతో ఆగస్టు 15న విడుదల చేసింది. నారీశక్తి, మహిళలకు రక్షణ గురించి కబుర్లు చెబుతున్న పెద్దలు ఈ కేసులో రేపిస్టులను విడుదల చేసేందుకు ఎవరినీ ఖాతరు చేయలేదు. కేసు విచారణ జరిపిన సిబిఐ కోర్టు జడ్జి కూడా వీరి విడుదలను వ్యతిరేకించారు." ఈ కేసులో నేరగాళ్లకు, బాధితులకు ఎలాంటి సంబంధమూ లేదు, ఎలాంటి వైరమూ లేదు. బాధితులు ఒక మతానికి చెందిన వారనే కారణాలతో మాత్రమే నేరానికి పాల్పడ్డారు. ఈ కేసులో చిన్న పిల్లలను, గర్భిణీని వదల్లేదు. ఇది అత్యంత హీనమైన విద్వేషపూరిత, మానవత్వం మీదనే జరిపిన నేరం" అని పేర్కొన్నారు. ఇలాంటి రెండింజన్ల పాలనే మణిపూర్‌లో కూడా ఉన్నందున మహిళలను నగంగా తిప్పి, అత్యాచారం చేసిన ఉదంతాన్ని వెల్లడి కాకుండా తొక్కి పెట్టాలని చూశారు. వీడియో వెల్లడి కావటంతో మొక్కుబడి ప్రకటనతో సరిపుచ్చారు. విద్వేషాన్ని రెచ్చగొట్టటంలో ఎవరూ తక్కువ తినటం లేదు. రిజర్వేషన్ల గురించి ఆందోళన తలెత్తితే మణిపూర్‌లో చర్చిలను తగులబెడతారు, మహిళల మీద అత్యాచారాలు చేస్తారు. మత విద్వేషం చెలరేగితే హర్యానాలో ఒక మతానికి చెందిన వారి నివాసాలు, దుకాణాల మీదకు మాత్రమే అక్కడి ప్రభుత్వ అధికారులు బుల్డోజర్లు నడుపుతారు. దేశం ఎటుపోతోంది అని గాదు ఎటు తీసుకుపోతు న్నారు, ఎవరు అన్నది ఆలోచించాల్సిన తరుణం వచ్చింది. దేశంలో ముస్లింలు, దళితుల మీద జరుగుతున్న దాడులను నమోదు చేసేందుకు 2017లో హిందూస్థాన్ టైమ్స్ పత్రిక పూనుకుంది. దాన్ని వెంటనే యాజమాన్యం నిలిపివేసింది, దానికి చొరవ చూపిన సంపాదకుడు రాజీనామా చేసి తప్పుకున్నారు. దీని వెనుక ఎవరి ఒత్తిడి ఉండి వుంటుందో వేరే చెప్పాలా ?

## ఎవ్వరేమన్నను...

నీ గురించి చదివాను విన్నాను తిరిగాను
లోపలున్నావన్నారు బయటన్నారు నీ పక్కనేనన్నారు
గొంతంతా నీగరగరే గతమంతా నీగొంగడే
మావాడివన్నారువాళ్లు, వీల్లేదన్నారు వీళు ౹
ఎందరొచ్చినా బెదర్లేదు నువ్వు, ఎన్నిదించినా కదల్లేదు
పైగా నవ్వు నీ నడుముకి మరో పూసయ్యింది – వీరుడివి
చూస్తుండగానే మనవూరు మనదేనన్నావ్
ఆడావ్ పాడావ్ పెనవేశావ్ చిక్కుకున్నావ్
తెంచుకున్నావ్ తెంపావ్ నీకునువ్వే తిరగబడ్డావ్
కానివి కాదన్నావ్ ఏ కలైనా ఇక్కడే పండాలన్నావ్
పంథాని పునఃపంకించమన్నావ్ – ధైర్యవంతుడివి
ఇంకా పిసుక్కుచస్తున్నారు కొందరు
మార్పు మానవసహజం అనొప్పుకోరు వాళ్ళు
మార్పు మానవహక్కని గుర్తించలేరు
బయట ఏముందన్న తపన నిషిద్ధం వాళ్ళకి
ఎక్కడో పెద్దాయనొప్పుకోడట. చట్రం. వీళ్ళొప్పుకోలేరు
కొంగుచాటు మనుషులు అంతా దాన్లోపలే.
అన్నావు నువ్వు చట్రానికి ఆవల మనిషున్నాడని, తనకో వాక్కుందని
నేనున్నానన్న ఆ భగవానుడున్నాడని మన పెద్దపుస్తకం రాసిన ఆ మహానుభావుడున్నాడనీ
స్థిమితపడ్డావ్. శాంతి రుచి చూశావ్
ఆస్వాదిద్దామన్నావ్ జట్టు కడదామన్నావ్ – దార్శనికుడివి
నిన్నెన్నో అనే ఉంటారు అన్నారు అంటారు
అవసరార్థం హత్తుకున్నారు



అంటనంతవరకు
తూట్ల తీర్పులకతీతం నువ్వూపిన ప్రశ్నపతాక
దారులు మారుతున్నాయన్నా నీతో –
ధన్యుడివి!

**చిలుకూరి రామ ఉమామహేశ్వర శర్మ**

## ఓటు హక్కును వినియోగించుకుని దేశాన్ని అభివృద్ధి చేసుకుందాం

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు19 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఎన్నికల సమయంలో ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు తమ ఓటును ఎలాంటి ఒత్తిడులకు, ప్రలోభాలకు లోను కాకుండా సక్రమంగా వినియోగించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశాన్ని అభివృద్ధి చేసుకుందామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 5కె రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుండి బస్టాండ్ మీదుగా తిరిగి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఐ ఓట్ ఫర్ షూర్ నినాదంతో జిల్లా రెవెన్యూ అధికారి కదం సురేష్, జిల్లా అధికారులు,విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ18 సంలు నిండిన ప్రతి ఒక్కరు బూత్ స్థాయి అధికారులు, ఆన్లైన్ లో ఫారం 6 ద్వారా తమ వివరాలను నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని,ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల ప్రలోభాలకు,ఒత్తిడు లకు లోను కాకుండా సరైన నాయకత్వాన్ని ఎన్నుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. దేశాన్ని పాలించే నాయకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన వరమని, ఈ హక్కును సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో ఓటు హక్కు ఎంతో విలువైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపుల కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు, వృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టరేట్ ఎదుట ధర్నా,కలెక్టర్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు19 (ప్రజాపాలన,ప్రతినిధి) : మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం పిలుపు మేరకు శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వచ్చేనెల సెప్టెంబర్ 2వ తేదీన కార్మిక సంఘం పిలుపుమేరకు సమ్మె చేయడం కొరకు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భగీరథ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి దుర్గం లింగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్,లు మాట్లాడుతూ కార్మికుల వేతనాలను అక్రమంగా ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో పెడుతూ ఎలాంటి జీవోలు అమలు చేయకుండా వెట్టి చాకి చేయించుకుంటున్న కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జీవో నెంబర్ 11 అమలు చేస్తున్నామని కార్మికులకు అనుస్కిల్ వేతనాన్ని ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్మికులకు బోనస్, ప్రయాణ ఖర్చులు, ఫోన్ బిల్స్, ఇతర అవసరాల కోసం నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, కనీస వేతనం రూ 26 ఇవ్వాలని, బీమా సౌకర్యం రూ 50 లక్షలకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న 2 నెల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఓదెలు, రాజేందర్, బుడ్డయ్య, జిల్లాలోని అన్ని మండలాల భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య విశేష స్పందన



చేవెళ్ల,ఆగస్టు 19,(ప్రజాపాలన): వెల్నున్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జ్, పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ వారి సహకారం తో చేవెళ్ల మండలంలోని చన్వల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... చన్వెల్లి గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ వైద్య శిబిరాన్నికి దాదాపు 300 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. అందులో ఎక్కువ శాతం 50 సంవత్సరాల పైబడిన వ్యక్తులు ఉన్నట్టు వైద్య బృందం తెలిపింది. ఎక్కువ సమస్యలు మోకాళ్ల నొప్పులు కంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఈ మోకాల సమస్యలు ఉన్న వ్యక్తులకు పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఆపరేషన్ చేయిస్తామని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమాలలో వెల్నున్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జి ప్రాజెక్టు మేనేజర్ బి.భద్రయ్య, పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ డీజీఎం డాక్టర్ సుమన్ కుమార్, నీరజ ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో చేరిన బియర్ఎస్ యువకులు

**పార్టీలోకి ఆహ్వానించిన రచ్చమల్ల సిద్ధేశ్వర్**

చేవెళ్ల ఆగస్టు 19 (ప్రజాపాలన ):చేవెళ్ల మండలంలోనిఎన్క్ పల్లి గ్రామంలో మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున50మంది యువత బిఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పిసిసి సభ్యులు రచ్చమల్ల సిద్దేశ్వర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది కాబ్బటి బిఆర్ఎస్ ను విడి కాంగ్రెస్ లో చేరుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, చంద్రారెడ్డి, నవీన్, ఫిరోజ్, ప్రేమ్ కుమార్, మసూద్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ మంచి మనసుతో...

# వైసీపీ ప్రభుత్వాన్ని దీవించాలి

### మీ అందరి ఆశీర్వాదాలు మన సీఎం జగన్‌పై మన వైసీపీ ప్రభుత్వం పై ఎల్లవేళలా ఉండాలి

### నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 19 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల గౌరవాన్ని పెంచుతూ వారి భవిష్యత్ కు పూర్తి భరోసాను కల్పిస్తున్న మన జగనన్న ప్రభుత్వం అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని 20, 21వ వార్డ్ అనగా రామిరెడ్డి పేట సంబంధించిన సచివాలయానికి గాను సంక్షేమ పథకాలు ద్వారా ఈ నాలుగు సంవత్సరాలు గాను 13.00 కోట్ల రూపాయలుతో అభివృద్ధి చేశారు. గడప గడపకు మన పభుత్వం కార్యక్రమంలోని భాగంగా నరసరావుపేట పట్టణంలోని 21వ వార్డ్ అనగా రామిరెడ్డి పేట పాత పోస్ట్ ఆఫీస్ ఏ మసీదు దగ్గర నుండి ఇంటింటా గడప గడపకు ప్రచారంలో పాల్గొన్న లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడగగా తమకు జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుంది అని ఎమ్మెల్యే కి తెలుపగా వారి వద్దనుంచి ఆశీర్వాదములు తీసుకున్న లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . మళ్లీ జగన్ ని ఆశీర్వదించాలని కోరారు. డా.గోపిరెడ్డి ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారుల తలుపు తట్టి మరీ వారినీ ఆప్యాయంగా పలకరించి మన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ కాలంలో అందిస్తున్న సంక్షేమ ఫలాలను నేరుగా వారికి వివరించి వారు పొందుతున్న లబ్ధిని గుర్తుచేస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చాక తమ ఇంటి పెద్ద కొడుకుగా..., కన్న కొడుకు...,పెద్ద అన్నగా...,మీకు అండగా నిలుస్తున్నారు అని తెలుపుతూ మీ అందరి ఆశీర్వాదాలు మన సీఎం జగన్ పై మన వైసీపీ ప్రభుత్వం పై ఎల్లవేళలా ఉండాలని, మంచి మనసుతో దీవించాలి అని డా.గోపిరెడ్డి తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన నాలుగేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ కి కే దక్కిందన్నారు అని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది ఎలక్ట్రికల్ ఏడిఈ, ఏఈ, హౌసింగ్ ఏఈ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, మహిళా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ, పోతురాజుల ప్ర తిష్ట మహొత్సవాలలో మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు ఆగస్ట్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని తోటరావులపాడు గ్రామంలో శనివారం అ త్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అ మ్మవారు, పోతురాజుల ప్రతిష్ట మహొత్సవాలలో శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుముందు గా ప్రతిష్ట మహొత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యేని స్థా నిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ స్తు లు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేయించారుఅనంతరం ఎమ్మెల్యే వేదమంత్రోచ్చారణతో ఆ శీర్వదించిన వేద పండితులు, శాలువతో సత్కరించా రు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ ఆధ్వర్యంలో.. పాకాల టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీలో చేరిన యువత



తిరుపతి రూరల్, ఆగస్టు 19, (ప్రజాపాలన న్యూస్): తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పాకాల మండలం టిడిపికి చెందిన యువత వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. పాకాల మండలంలోని మద్దినాయన పల్లి పంచాయతీ.. కొత్తవడ్డి పల్లికి చెందిన టీడీపీ యూత్ లీడర్లు ఎం.శశికుమార్, బి.నరేష్, కే.లక్ష్మీపతి తదితరులకు మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. శనివారం తుమ్మలగుంటలోని మోహిత్ రెడ్డి నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. యువనేత మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా నిరతికి ఆకర్షితులమై వైఎస్ఆర్సీపీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోగరాల హరిప్రసాద్ రెడ్డి, ఈశ్వరయ్య, శివ, కీర్తి శేఖర్, సిద్దయ్య, మోహన్, వెంకటేష్, లోకనదం, నాగరాజ, మారయ్య, మని, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని ఏడవ సచివాలయం వద్ద గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారుసమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించారుఈ సం దర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం స త్ఫలితాలనిస్తోంది అని అన్నారు. పేదరికంతో గర్భి ణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం తో రక్త హీనతకు గురవుతున్నారు అని వారికి పుట్టిన బిడ్డ లు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నా రు.దీనిని గుర్తించిన ప్రభుత్వం తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం అదనపు పౌష్టికాహారం అందించాలని నిర్ణయించి వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు.ప్రభుత్వం అందజేస్తున్న వైయ స్సార్ సంపూర్ణ పోషణ కిట్ లను సద్వినియోగం చేసుకోవాల ని అన్నారు

## గడపగడపలో స్వామికి ఘన స్వాగతం



చిత్తూరు జిల్లా, పెనుమూరు (ప్రజాపాలన న్యూస్): గంగాధర నెల్లూరు నియోజకవర్గం, పెనుమూరు మండలం, సాతంభాకం పంచాయతీ, ఎస్ రామాపురం గ్రామం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి విచ్చేసి పంచాయతీలోని పలు గ్రామాలలో ఆయనను గజమాలు, హారతులతో స్వాగతిస్తూ సర్పంచ్ కృష్ణారెడ్డి ఎంపీటీసీ యశోద రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ చంద్రబాబు పుంగనూరు పర్యటనలో భాగంగా అలజడులు సృష్టించి ప్రజలను భయకంపితులు చేసి కల్లోలం సృష్టించాలని చంద్రబాబు ప్రయత్నించిన పోలీస్ అధికారులు సమన్వయంతో చాకచక్యంగా చంద్రబాబు కుట్రలను తిప్పి కొట్టారని తెలిపారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చేస్తున్న పన్నాగాలు కారణంగా ప్రజలలో వీరు బలహీనం అవుతున్నారని మీడియా వాస్తవాన్ని ప్రజలకు చూపడంలో శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ ఆశీర్వాదంతో మరోసారి మీ ముందుకు రాబోతున్ననాను : జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



మధిర, ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి: సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మరోసారి మీ ముందు రాబోతున్నానని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. మధిర మున్సిపాలిటీ దళిత కాలనీలో 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి శనివారం 200 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు వారికి పార్టీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమల్ రాజు, కొండ బాల మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎంగా కేసీఆర్ ఉండాలన్నారు. దళితులను పేదలను పట్టించుకున్నది ఒక్క కేసీఆర్ అని అన్నారు. గృహలక్ష్మి, దళిత బంధు , ఏ పథకమైనా కేసిఆర్ తోనే సాధ్యపడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎన్నికల్లో గెలిస్తే పెన్షన్ ఇస్తామని మాయమాటలు చెబుతున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పే మాయ మాటలకు జాగ్రత్తగా ఉండాలన్నారు. దళితుడైన మధిర ఎమ్మెల్యే మధిర లోఒక్క అంబేద్కర్ విగ్రహం కూడా పెట్టించలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ సీఎంగా మధిరలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండే విధంగా రానున్న ఎన్నికల్లో " కారు "గుర్తుకే ఓటు వేయాలంటూ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకొని పార్టీలో చేరామంటూ అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జనగణన చేపట్టాలి



మంచిర్యాల టౌన్, ఆగష్టు 19, ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జన గణన చేపట్టాలని శనివారం రోజు మంచిర్యాల పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1931 లో బీసీ గణన చేపడితే దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్ల అవుతున్నాం గతంలో దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ కావచ్చు ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి కావచ్చు బీసీ గణన చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న బిజెపిని బీసీ సమాజం ఖండించాల్సినటువంటి అవసరం ఉంది కేంద్ర హోంశాఖ మంత్రి పార్లమెంటు సాక్షిగా బిసి గణన చేపడతామని హామీ ఇచ్చి విస్మరించడం సిగ్గుచేటు అని అన్నారు. దేశంలో గుర్తింపు పొందిన 27 రాజకీయ పార్టీలు బిసి గణనకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు ఇవ్వడం జరిగింది అలాగే తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ బీసీ గణన విషయంలో బిజెపి మొండి వైఖరి అవలంబిస్తుంది బీసీ గణన చేపడితే విద్య ఉద్యోగాలలో తో పాటు స్థానిక సంస్థలలో కొనసాగుతున్న రిజర్వేషన్లను పెంచాల్సి వస్తుందని పాలకులు భావిస్తున్నారు అలాగే బీసీ గణన లెక్క తేలితే చట్ట సభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి వస్తుందన్న ఉద్దేశంతో బీసీ గణనకు వెనుకాడుతుంది బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా ఎన్ని రోజులు దాటవేస్తారని ప్రశ్నించారు. ఈ దేశంలో రాష్ట్రంలో గత 40 సంవత్సరాలుగా బీసీ గణన చేపట్టాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ మా ఉద్యమ ఆకాంక్షను గుర్తించడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది ఇప్పటికైనా బీసీల న్యాయమైన వాటా న్యాయమైన డిమాండ్స్ పై బిజెపి సానుకూలంగా స్పందించి బీసీ గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టికి తీసుకెళ్లి బీసీ సమాజం ముందు బిజెపిని దోషిగా నిలబెడతాం. రాబోయే సార్వత్రిక ఎన్నికల లోపు బిజెపి తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ బీసీ సీనియర్ నాయకులు కర్రే లచ్చన్న రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకన్న బోడంకిమహేష్ రాసమల్ల కుమార్ జైపాల్ సింగ్ నార్ల మహేందర్ ఆరిందల రాజేశం నల్ల నాగేందర్ కొమ్ము రాజన్న అడ్వకేట్ సత్యాన్న అందే సంతోష్ ఆరే వెంకటస్వామి కీర్తి బిక్షపతి ములుగురి వెంకటేష్ బోడంకి కార్తికేయ పాల్గొన్నారు.

## టీ స్టాల్ ప్రారంభించిన మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి






ఇబ్రహీంపట్న ఆగస్టు తేదీ 19 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని బస్ డిపో ఎదురుగా యాట వెంకటేష్ నూతనంగా ఏర్పాటు చేసిన టీ గార్డెన్ ఇరానీ చాయ్ ఫాస్ట్ ఫుడ్ పాయింట్" ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటీ) ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెర్కొని రాజు. బొట్టు రమేష్ . బీఆర్ఎస్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## జీవనశ్రీ హాస్పటల్ ప్రారంభించిన యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు



అశ్వారావుపేట ప్రజాపాలన (ప్రతి నిధి) అశ్వారావుపేట లో గత 2సం.గా వైద్య సేవలు అందిస్తున్న జీవనశ్రీ హాస్పటల్ , నూతన సదుపాయాలతో గుర్రాలచెరువు రోడ్డు లో కొత్త బిల్డింగ్ కి మార్చగా యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణ చంద్,ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, జెడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి,మండల నాయకులు మందపాటి రాజ మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ చిట్టూరి పణీంద్ర,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు,చిప్పనపల్ల శ్రీను,బండారి శ్రీను, కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

## భువనగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





హైదరాబాద్ 19 ఆగస్టు ప్రజాపాలన: భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం, పెద్ద పర్వతాపూర్ గ్రామంలో గల సాయి ధామం లోని శ్రీ సాయి విద్యాధామం ఉచిత ఉన్నత పాఠశాలలో సుమంత్ కంటి ఆసుపత్రి, భువనగిరి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరంను స్వామి శ్రీ రామానంద ప్రభూజీ ప్రారంభించారు. సమాజ సేవలో రోటరీ క్లబ్ సేవలు మరువలేనివి అని అన్నారు. పాఠశాలలో గల 240 విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించారు. దృష్టి లోపం గల విద్యార్థినీ విద్యార్థులకు హొటల్ వివేరా యాజమాన్యం ద్వారా రెండు, మూడు రోజులలో కంటి అద్దాలు అందజేయడం జరిగుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఫకీర్ కొండల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి చైర్మన్, రోటరీ ఫౌండేషన్ జోన్ 2, మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల రెడ్డి, సభ్యులు జిట్ట భాస్కర్ రెడ్డి, ఆశ్రమ ఫౌండర్ ట్రస్టీ గంగుల చంద్రారెడ్డి, సుమంత్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పోతు కృష్ణమూర్తి, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గురునానక్ విద్యాసంస్థల యాజమాన్యం ప్రశంస పత్రాలను అందజేసిన ఇనిస్ట్యూట్ చైర్మన్ కోహ్లీ




ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపం లోని గురు నానక్ ఇన్స్టిట్యూషన్స్ వారు 19 వ గ్రాడ్యుయేషన్ మరియు ప్లేసెమెంట్ డే ను ఆగస్టు, 19, 2023 నిర్వహించారు. గురు నానక్ ఇనిస్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ (జి.ఎన్.ఐ.టి.సి) గురు నానక్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (జి.ఎన్.ఐ.టి) నుండి సుమారు 1497 మంది పట్టభద్రులైన విద్యార్థులకు విద్యాసంస్థల వైస్-చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అసోసియేట్ డైరెక్టర్లు మెరిట్ సర్టిఫికెట్స్ ను, డిగ్రీ పట్టాలను బహుకరించారు. బాచిలర్ డిగ్రీ మాస్టర్స్ డిగ్రీ కోర్స్ లకు గాను ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన గ్రాడ్యుయేట్లకు 32 గోల్డ్ సిల్వర్ మెడల్స్ ను బహుకరించారు. సుమారు 120 కు పైగా బహుళ జాతి కంపెనీలలో ఆన్ అండ్ ఆఫ్ క్యాంపస్ సెలెక్షన్స్ ద్వారా ఉద్యోగాలు పొందిన జి.ఎన్.ఐ.టి.సి. నుండి 944, జి.ఎన్.ఐ.టి నుండి 364 జి.ఎన్.ఐ.పి నుండి 42 కలిపి మొత్తం 1350 మంది విద్యార్థులకు గురు నానక్ విద్యాసంస్థల యాజమాన్యం వారు ఉద్యోగ నియామక పత్రాలను, ప్రశంసా పత్రాలను అందచేశారు. వివిధ సంస్థలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల జాబితా ఈ విధంగా ఉంది. సి టి సి 146, దూత్ ట్రాన్స్మిషన్స్ 110, వేల్యూ మొమెంటం 93, టి సి ఎస్ 77, ఎల్ టి ఐ మైండ్ ట్రీ 53, మొదలైనవి. ఈ సంవత్సరం అత్యధికంగా 27 లక్షల వార్షిక వేతనాన్ని వేల్యూ లాబ్స్ సంస్థ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు పొందారు. ఎంబీఏ విద్యార్థులు అత్యధికంగా 12 లక్షలు మరియు ఫార్మసీ విద్యార్థులు 8.5 లక్షలు గరిష్ట వార్షిక వేతనంగా బైజూస్ సంస్థ ద్వారా పొందారు.గురు నానక్ విద్యా సంస్థల వైస్-చైర్మన్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతూ ఈ విద్యా సంస్థలు బలమైన శక్తిగా ఎదగాలని, ఈ సంస్థ నుండి ఉత్తీర్ణులైన విద్యార్థుల నిబద్ధత మరియు నైపుణ్యాల నుండి దేశం ప్రయోజనం పొందాలని ఆయన అన్నారు. విద్యార్థులందరూ భారత జాతి నిర్మాణంలో భాగస్థులు కావాలని ఆకాంక్షించారు.విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. సైనీ మాట్లాడుతూ, అర్హులైన పట్టభద్రులందరూ ప్రతిష్టాత్మకమైన బహుళ జాతి సంస్థలలో ప్లేసెమెంట్స్ పొందినట్లు చెప్పారు. గ్రాడ్యుయేషన్ డే అనేది ప్రతి విద్యార్థి జీవితంలో మరపురాని సంతోషకరమైన రోజని, గురు నానక్ విద్యా సంస్థలలో నుండి గ్రాడ్యుయేట్ ఐన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, బాధ్యతాయుతంగా విలువలు కలిగినగురు నానక్ ఇన్స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ గురు నానక్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అటానమస్ ఇన్స్టిట్యూషన్స్ గా సేవలందిస్తూ నేక్ ఏ ప్లస్ గ్రేడ్ ఎన్.బి.ఏ అక్రెడిటేషన్ పొందినవని అన్నారు. జి.ఎన్.ఐ.టి.సి. డైరెక్టర్ డాక్టర్ కడుగంటి వెంకటరావు, జి.ఎన్.ఐ.టి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనాథ రెడ్డి, జి.ఎన్.ఐ.టి.సి. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి. పార్థసారథీ, జి.ఎన్.ఐ.టి.సి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషి సయాల్, డీన్ ఆర్ డి డాక్టర్ ఎస్ వి రంగనాయకులు ఇతర అసోసియేట్ డైరెక్టర్లు, హెచ్ ఓ డి లు, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎం.బి.ఏ అధ్యాపకులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



మేడిపల్లి ఆగస్టు 19 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ వాసవి నగర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ గుంటి అనిల్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు రూ 10 వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, ఆనంద్ యాదవ్, మధు, హరి, ముత్యాల పాండు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా కాలనీ ఏపీ జి వి బి బ్యాంకు వేరే చోటకు: మార్చొద్దు ఖాతాదారులు



మధిర ఆగస్టు 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీ ఏపీజీవీ బీ బ్యాంకు ను వేరే చోటకి మార్చే ఆలోచన విరమించుకోవాలని కోరుతూ ఖాతాదారులు బ్యాంక్ మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా కాలనీలో ఉన్న ఏపీ జి వి బి బ్యాంకు. మెయిన్ రోడ్ లో ఉన్న బ్రాంచ్ ని తీసేసి లోపలకి ఇరుకు రోడ్డు లో, ఫస్ట్ ఫ్లోర్ లో పెట్టడం వలన సీనియర్ సిటిజెన్లు,మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని కనుక బ్యాంకు ను యధావిదంగా ఉన్నచోటనే ఉంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు కళ్యాణపు పుల్లారావు, తల్లపు రెడ్డి నాగిరెడ్డి, కటకం నరసింహారావు, ముత్తయ్య, రాంబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## సీఎం కేసీఆర్ మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నాలు: రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్





మేడిపల్లి, ఆగస్టు19 (ప్రజాపాలన ప్రతినిధి)ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చిన సీఎం కేసీఆర్ వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒకరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ రామంతాపూర్లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద చేపట్టిన 48 గంటల నిరసన దీక్షలో డాక్టర్ లక్ష్మణ్ పాల్గొని ప్రభాకర్ కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు పథకాలు నియోజకవర్గంలో పది మందికి కూడా ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు 30శాతం కమీషన్ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. అర్హులైన ప్రతిఒకరికీ రాష్ట్ర సంక్షేమ పథకాలు అదేవిధంగా పోరాటం చేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ఆశ చూపి బీఆర్ఎస్లో చేరాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. కుల వృత్తులను గతంలో పట్టించుకోలేదని, కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావు ,కక్కిరేణి చేతన హరీష్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, ఎంపాల పద్మా రెడ్డి, ఎస్టీ మోర్చా కార్యదర్శి రవి నాయక్, చింతోజు శ్రీనివాస చారి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, కక్కిరేణి హరీష్, దేవేందర్ రెడ్డి, గోనే శ్రీకాంత్, కుమారస్వామి, బాలకృష్ణ, రేవల్లి రాజు, వెంకట్ రెడ్డి, మల్కా ప్రకాష్ ,నాదం, రమేష్ యాదవ్, వినోద్, పి గోపాల్ గౌడ్ ,రామ్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## గతకాల జ్ఞాపకాలకు మూలాధారం ఫోటోగ్రఫీ



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రం లో ఫోటో గ్రపి పితామహుడు లూయిస్ దగ్యూరే చిత్ర పటానికి పూలా మలలు వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ అనాదికాలం నుంచి ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక గుర్తింపు ఉండేది రాను రాను అది తగ్గుముఖం పట్టినప్పటికీ అప్డేట్ వర్షన్ కెమెరాలతో ముందుకు సాగుతోంది ఒకప్పుడు ఒక కార్యక్రమం కానీ ఫంక్షన్ కానీ జరగాలంటే కెమెరామెన్ చాలా ముఖ్యమైన వ్యక్తిగా ఉండేవాడు ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ఫోన్స్ అవడంతో సెల్ఫోన్ కెమెరాతో పని కానిస్తున్నారు అప్డేట్ వర్షన్ లేని కెమెరామెన్లు ఫీల్డ్ కు దూరమవుతున్నారు అని అన్నారు అధికార ప్రభుత్వం ఫోటోగ్రఫీ సంఘాల కి కెమెరాలతో పాటు ఫోటోషూట్ కు సంబంధించిన అన్ని పరికరాలు ఉచితంగా అందిస్తే బావుండు అని అన్నారు ఈ కార్యక్రమంలో షాబాద్ మండల అధ్యక్షుడు కర్వ మల్లేష్ ,గౌరవ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాము , ప్రధాన కార్యదర్శి శేకర్, కోశాధికారి శ్రీదర్ రెడ్డి,లక్ష్మణ్,రాములు దేవేందర్, భీమేశ్ , అంబేద్కర్, మరియు ఫోటో %ఆ% వీడియో గ్రాఫర్ మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### నూతన వధూవరులన ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర ఆగస్టు 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామం కు చెందిన దోర్నాల వసంతరావు కృష్ణమ్మ దంపతుల కుమారుడు లిదోర్నాల సంతోష్ మేరీ స్టెల్లాలి ల వివాహ వేడుకకు రెడ్డి గార్డెన్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లితూమాటి నవీన్ రెడ్డిలి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దార బాలరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవికుమార్లి మండల బిసి సెల్ అధ్యక్షులు లిచిలువేరు బుచ్చిరా%శీ%లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిపారుపల్లి విజయ్ కుమార్లి నిడమానూరి వంశిసంధ్యా తదితరులు పాల్గొన్నారు.

# దళిత రచయితల, కళాకారుల, మేధావుల ఐక్యవేదిక

## విశాలసాహితి ప్రచురణల గురించి

## 'దళిత బహుజన సాహిత్య యుగం' (1990-2010)



సామాజిక ఉద్యమాలతో ముడిపడిన జీవితం నాది. మనిషి ఒక్కడే విడిగా మనలేడు. ప్రకృతితో, సామాజిక సంబంధాలతో, మానవీయ స్పందనల కలయికతో జీవిస్తాడు. సామాజిక ఉద్యమాలు నా జీవితం విడదీయలేనిది. ప్రాణం, దేహం రెండూ కలిసి ఉన్నట్టుగానే నా జీవితంలో ఉద్యమాలు, నేను కలిసి కొనసాగుతూ వస్తున్నాను. అలా 1990 నుండి నూతన అవగాహనతో రచనలు చేస్తూ, విశాలసాహితి ప్రచురణలు ప్రారంభించాను. 'దరకమే ఐక్య వేదిక' నిర్మాణంలో చురుకుగా పాల్గొని దానికి వ్యవస్థాపక అధ్యక్షుడిగా కృషి చేశాను. ఆ కృషి చరిత్రాత్మకమైనది. మూడు దశాబ్దాల్లో మేము సమిష్టిగా చేసిన కృషి సమాజాన్ని ఆధునిక అవసరాలకు అనుకూలంగా మలుపు తిప్పింది. చరిత్ర నా చరిత్రలో భాగం. నా చరిత్రలో ఆయా సంస్థల చరిత్ర విడదీయలేని భాగం.

విశాల సాహిత్య అకాడమీని 1990లో ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 175 పుస్తకాలు ప్రచురించాము. నా పుస్తకాలతో పాటు ఇతరుల పుస్తకాలు 75కు పైగా ప్రచురించడం జరిగింది. అంతకుముందు కరీంనగర్ బుక్ ట్రస్ట్ పేరిట మిత్రులం నిజాం వెంకటేశం, ఆర్.కె., అల్లం రాజయ్య తదితరులం కలిసి 1982లో 'బతుకుపోరు' నవల, 'భూమి', 1983లో 'బగ్గుపొరల్లో', 1984లో 'అడవిలో వెన్నెల' కథా సంపుటాలు ప్రచురించాము. 1985లో కారంచేడు ఉద్యమ స్ఫూర్తి దేశాన్ని కదిలించింది. అంబేద్కరిజం పట్ల నూతన దృష్టి పెరిగింది. 1984 నుండి 1990 దాకా నేను విప్లవ ఉద్యమంతో మమేకమై పనిచేస్తూ 1985 నుండి రహస్య జీవితం గడిపి 1990 ఏప్రిల్‌లో బహిరంగ జీవితంలోకి వచ్చి, తిరిగి పాత ఉద్యోగంలో చేరాను. ఆ సరికి రాష్ట్రంలో మండలాలు ఏర్పడ్డాయి. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు నిర్బంధం, క్రూర హింసగా మారింది. టిడిపిని ఓడించి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం అందించాలి. డా॥ మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయంలోనే 1989 మండల్ కమిషన్ రిజర్వేషన్ అనుకూల, వ్యతిరేక ఉద్యమాలు పెల్లుబికాయి. చుండూరు ఉద్యమంతో పాటు 1991లో డా॥ బి.ఆర్. అంబేద్కర్ శత జయంతి ఉత్సవాలు, మహాత్మా జ్యోతిబా ఫూలే శత వర్ధంతి ఉత్సవాలు, బహుజన సమాజ్ పార్టీ భావజాలంతో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా చైతన్యం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ శత జయంతి సందర్భంగా నాతోపాటు పలువురు సాహితీవేత్తలను సన్మానించింది. దళిత రచయితల కళాకారులు మేధావుల ఐక్యవేదిక ఏర్పాటు చేయడానికి 1990 నుండి కృషి ప్రారంభించాము. తొలుత గూడ అంజయ్య, బి.ఎస్. రాములు, మాష్టార్జీ, నారగోని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, ఇంగిలాల రామచంద్రరావు, నల్లా సూర్యప్రకాష్, కె. సీతారాములు, కంచె అయిలయ్య, పి.ఎన్. ప్రసంగి, పి. రాములు, కె. రామలక్ష్మణ్, ఉ. సాంబశివరావు, కె.జి. సత్యమూర్తి, ఖాదర్ మొహియుద్దీన్, తదితరులతో కలిసి ఒక నిర్మాణ రూపం ఇచ్చే కృషి చేశాము. 1992 జూన్ 21న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో దళిత సాహిత్య సదస్సు జరిగింది. ఆ సందర్భంగా దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్యత కోసం ఒక కరపత్రం రూపొందించి పిలుపునిచ్చాము. 6 డిసెంబర్ 1992లో కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి సదస్సు, 3 జనవరి 1993లో వరంగల్ సదస్సు, అలాగే హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో జిల్లా సభలు, సాహిత్య సదస్సులు జరిగిన తర్వాత రాష్ట్ర మహాసభలు 1993 ఫిబ్రవరి 12, 13 తేదీలలో రెండువేల మందితో పెద్ద ఎత్తున జరిగాయి. సాహిత్య చరిత్రను, సాహిత్య ప్రక్రియలను, వస్తువును, శిల్పంను, సాహిత్య ఉద్యమాలు మలుపు తిరిగాయి. దరకమే ఐక్యవేదిక ఆవిర్భావానికి ముందు, ఆవిర్భావానికి తర్వాత అనేదిగా ఒక స్పష్టమైన యుగ విభజన జరిగింది. దళిత బహుజన సాహిత్య యుగం ప్రారంభమై కొనసాగుతున్నది. అలా ఉ. సాంబశివరావు, నారగోని, మాస్టార్జీ, ఇంగిలాల రామచంద్రరావు, స్వంత సంస్థ నిర్వహిస్తూనే దరకమే ఐక్యవేదికలో భాగస్వాములయ్యారు. ఆ క్రమంలో ప్రచురణ సంస్థగా ఉన్న విశాలసాహితి 1995 నుండి సాహిత్య సభలు నిర్వహించే సంస్థగా విస్తరించింది. మహాకవి జాషువ జయంతి ఉత్సవాలు మొదలుకొని అనేక సభలు, సమావేశాలు, పుస్తకావిష్కరణలు నిర్వహించింది. వీరందరు దరకమే ఐక్యవేదికలో భాగస్వాములని మర్చిపోకూడదు. అలాగే దీనికి వెలుపల ఇంతకు ఎన్నోరెట్లు దరకమే ఐక్యవేదిక స్ఫూర్తితో ఎదిగి వచ్చారు. ఇది 1990ల నుండి తెలుగు సాహిత్యంలో దళిత బహుజన సాహిత్య యుగం నడుస్తున్నది. 1991లో 'గతితర్క తత్వదర్శన భూమిక' గ్రంథం వెలువడడంతో భావజాల చర్చ మలుపు తిరిగింది. మొదటి రాష్ట్ర మహాసభల్లో బి.ఎస్. రాములు అధ్యక్షులుగా, మాష్టార్జీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1995 మేలో వరంగల్‌లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో అధ్యక్షులుగా ఆచార్య ననుమాస స్వామి, అనిశెట్టి రజిత ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక య్యారు. ఆ క్రమంలో మాష్టార్జీ, ఉ. సాంబశివరావు, కె. రామలక్ష్మణ్, గూడ అంజయ్య, ఇంగిలాల రామచంద్రరావు, కె. సీతారాములు, ఎం. అనంతయ్య, వి.జి.ఆర్. నారగోని, రాష్ట్ర అధ్యక్షులుగా, కార్యదర్శులుగా ఎన్నికవుతూ వచ్చారు. మూడు దశాబ్దాలుగా వందలాది రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు, గాయకులు, విద్యావంతులు బహుజన సాహిత్య సామాజిక ఉద్యమాల్లో పనిచేస్తున్నారు. అనేక కొత్త తరాలు వాగులై, ఉపనదులై ఎదుగుతూ వచ్చి దళిత, బహుజన సామాజిక ఉద్యమాల్లో మహా




ప్రవాహంలా కలిసిపోయారు. వీటన్నిటికి కారంచేడు, మండల్ కమిషన్, చుండూరు, దళిత మహాసభ ఉద్యమాల నేపథ్యంలో రూపుదిద్దుకున్న దరకమే ఐక్యవేదిక ఒక సైద్ధాంతిక కేంద్రం. ఈ క్రమంలో వ్యక్తిత్వ వికాసం, సామాజిక నాయకత్వం, జీవితం పట్ల అవగాహన, ఉద్యమ నిర్మాణాలు, అనేక అస్తిత్వ వాదాలను కలుపుకొని సమస్థ, వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, మత, దేశ, భాష, వివక్షతలు, అసమానతలను రూపుమాపే వ్యక్తిత్వ నిర్మాణం, నాయకత్వం ఎదగాల్సిన అవసరం ఉంది. ఈ ఆవశ్యకతను గుర్తించి, 'గతితర్కం మార్క్సిజం అంబేద్కరిజం', 'బౌద్ధం సోషలిజం', 'అంబేద్కరిజం సోషలిజం', 'భౌతికవాద ప్రాపంచిక దృక్పథం', 'పెట్టుబడి శ్రమశక్తి నిర్వహణ సామర్థ్యం', 'ప్రేమ అంటే ఏమిటి?', 'బహుజనతత్వం', 'బీసీలకు రాజకీయ




అధికారం' 'వ్యక్తిత్వ వికాసం', 'జీవితం అంటే ఏమిటి', 'స్వాతంత్ర్యానంతర తాత్విక సామాజిక పరిణామాలు', 'సామాజిక న్యాయం అంటే ఏమిటి?', 'జ్ఞానం పుట్టుక', దరకమే ఐక్యవేదిక సృష్టించిన 'దళిత బహుజన సాహిత్య యుగం', 'సమగ్ర వ్యక్తిత్వ వికాసం', 'లీడర్‌షిప్', 'భారతీయ సమాజం నేటి రాజకీయ సామాజిక పరిణామాలు', 'అవగాహన', 'సంభాషణ', 'దారి ఎటు?', 'బీసీ నోట్‌బుక్', 'ఇండియాలో ఫెడరలిజం', 'భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు', 'బీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్', తెలంగాణ రాష్ట్రం ఆవశ్యకత గురించి 42 పుస్తకాలు. 'బి.పి. మండల్ జీవితం సంక్షిప్త పరిచయం' మొదలైన రచనలు వెలువరించడం జరిగింది. 'బతుకుపోరు' తర్వాత 'చూపు', 'జీవనయానం' నవలలతో పాటు అనేక కథా సంపుటాలు ప్రచురించడం జరిగింది. కథలు, నవలల్లో 'బుద్దిస్ట్, అంబేద్కరిస్ట్ మానవతా వాదం'తో 'ప్రజాస్వామిక స్వామ్యవాద వాస్తవికత'ను, సాహిత్య రచనల్లో ప్రవేశపెట్టడం జరిగింది. ఇలా 1990ల నుండి తాత్విక సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య రంగాల భావజాలంలో, సమస్థ ప్రక్రియల్లో సమగ్ర సామాజిక వికాసం – సమగ్ర సామాజిక విప్లవం నినాదాలతో మలుపులు వేగం పుంజుకున్నాయి. 1985 గ్లాస్‌నాస్త్ పెరిస్త్రోయికా గాట్ ఒప్పందాలు, 1990 నుండి ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ, విశ్వవ్యాప్తంగా, అనేక పరిణామాలతో 'ప్రపంచీకరణ యుగం' ప్రారంభమైంది. పి.వి. నరసింహారావు ప్రధానమంత్రిగా అనేక సంస్కరణలు చేపట్టారు. వీటన్నిటి నేపథ్యంలో 1992 నుండి 2010 మధ్య కాలంలో దరకమే ఐక్యవేదిక స్ఫూర్తితో ఎందరో ఎదిగి వచ్చారు. 1985–89 నుండి ఉ.సా., కంచె అయిలయ్య, మారోజు వీరన్న ఒకవైపు, కె.జి. సత్యమూర్తి, బి.ఎస్. రాములు, గద్దర్ తదితరులు మరొకవైపు, బజ్జా తారకం, కత్తి పద్మారావు, బీరం మస్తాన్‌రావు ఇంకొకవైపు సిద్ధాంత చర్చలతో సామాజిక ఉద్యమాల్లో మార్పులకు కారణమయ్యారు. 1991 నుండి ఏటుకూరి బలరామమూర్తి విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు, ఎస్వీ సత్యనారాయణ, ఖాదర్ మొహియుద్దీన్, ఉషా ఎస్ డానీ, షరీఫ్, బిఎస్పీ... నల్లా సూర్యప్రకాష్, డా॥ కొల్లూరి చిరంజీవి, చంద్ర రాజేశ్వరరావు, తమ్మినేని వీరభద్రం, తెల్కపల్లి రవి, గణపతి, కూర రాజన్న, వరవరరావు, వంగపండు, కాళీపట్నం రామారావు, కొత్తపల్లి రవిబాబు, సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్, మావోయిస్టు, కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీలు ఉద్యమాలు తమను తాము సమీక్షించుకున్నాయి. కొంతమేరకు తమను తాము మార్చుకున్నాయి. ఇవాళ అరసం, విరసం, జనసాహితీ సాంస్కృతిక సమాఖ్య, అరుణోదయ, జననాట్య మండలి, ప్రజానాట్య మండలి, తెలంగాణ ధూం ధాం, తెలంగాణ సాంస్కృతిక వేదిక, తెలంగాణ రచయితల వేదిక, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి, కుల నిర్మూలన పోరాట కమిటీ వంటి సంస్థలు కుల సమస్యను పట్టించుకున్నాయంటే అదంతా దరకమే ఐక్యవేదిక ఖాతాకే జమవుతుంది. ఇలా వారంతా మారిన క్రమంలో అవసరమైన విషయాలపట్ల అందరం కలిసి పనిచేస్తూ రావడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో నూతన కర్తవ్యాలకు, కార్యాచరణకు, నూతన అవగాహనతో వ్యక్తిత్వ నిర్మాణం, సామాజిక నాయకత్వం ఎదగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఆ క్రమంలో అనేక పుస్తకాలు ప్రచురించాము. వందలాది ప్రసంగాలు, సదస్సులు, శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. ఇలా సమిష్టి కృషి సంస్థలు, వ్యక్తిగత కృషి అనేవి కలిసిపోయి నాకంటూ వ్యక్తిగత జీవితమంటూ ఏమీ లేకుండా సామాజిక జీవితమే, సామాజిక ఉద్యమాలే జీవితంగా కొనసాగిన క్రమం గమనించవచ్చు.

## వయ్యారిభామ కలుపు మొక్కల నిర్మూలన చర్యలు చేపట్టాలి: ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ కె.రుక్మిణి దేవి




మధిర ఆగస్టు 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన మనుషులకు, పశువులకు, పంట పొలాలకు నష్టం కలిగించే వయ్యారిభామ కలుపు మొక్కల నిర్మూలన చర్యలు చేపట్టాలని మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె రుక్మిణి దేవి పేర్కొన్నారు. వయ్యారి భామ కలుపు మొక్కల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా శనివారం పరిశోధనా స్థానంలోని అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1956లో అమెరికా నుండి భారతదేశం లోకి ఈ మొక్క వచ్చిందన్నారు. ఈ మొక్కల పుప్పొడి రేణువుల వలన మనుషులలో దగ్గు ఆయాసంతోపాటు దురద, దద్దుర్లు వస్తాయన్నారు. ఈ మొక్కలను తింటే పశువులలో కూడా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బీడు, బంజర, ఖాళీ ప్రదేశాలలో పంట పొలాలలో ఉండే వయ్యారిభామ కలుపు మొక్కలను పూత దశకు రాకముందే వేళ్ళతో సహా పెకిలించి గుంటలలో వేసి పూడ్చాలన్నారు. వయ్యారిభామ కలుపు మొక్క ఒక్కొక్కటి ఐదు నుండి 25 వేల వరకు విత్తనాలను ఉత్పత్తి చేస్తుందని ఈ విత్తనాలు గాలి, నీటి ద్వారా వ్యాప్తి చెందుతాయి అన్నారు. కలుపు మొక్కల నివారణకు గ్లైఫసెట్ 10 మిల్లీమీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి లేదా పారాక్యాట్ 5 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ టి భరత్, కె నాగస్వాతి, సాయిదీక్షిత్, అనూష, అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



లక్షెట్టిపేట, ఆగస్టు 19, ప్రజాపాలన: లక్షెట్టిపేట పట్టణంలో శనివారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను స్థానిక విశ్రాంతి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎస్సై లక్ష్మణ్ పాల్గొని ఫోటోగ్రాఫర్ల తో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవ జీవితంలో ఫోటో గ్రఫీకి విడదీయలేని బంధం ఉందన్నారు. వెయ్యి మాటలు చెప్పలేని భావాలను ఒక్క ఫోటోతో చెప్పవచ్చని, అలాంటి అద్భుత కళ ఫోటోగ్రఫీ అని కొనియాడారు. ఫోటోగ్రాఫర్స్ తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరు చుకుంటూ పురోభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం రిటైర్డు సీనియర్ ఫోటో గ్రాఫర్ మామిడి రవి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పు శ్రీనివాస్,ఫోటో గ్రాఫర్స్ వీరామల్ల రాజు గోపాల్ రావు,కుడెల్లి వరుణ్,ప్రవీణ్,అనిల్,మధు చారి,వినిత్, భాను, బిమేష్,,కమల్,వెంకటేష్, శ్రీను,రాంబాబు, కిరణ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదానం



మధిర ఆగస్టు 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో దాతల సహకారంతో ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఆలయ కమిటీ తెలిపారు ఈరోజు అన్నదానం దాతలు తుములూరు ఉపేందర్ ధర్మపత్ని కమల కుమారి, శ్రీమాన్ కేతేపల్లి రాజశేఖర్ ధర్మపత్ని రేణుక,కుమార్తె దర్శిని, కీర్తిశేషులు శ్రీమాన్ కాలం రాములు ధర్మపత్ని కీర్తిశేషులు భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీమాన్ కాలం వీరభద్రం ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాత తుములూరు ఉపేంద్ర మాట్లాడుతూ శనివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం లో పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, ఊటుకూరి ప్రభాకర్ రావు, తూములూరి ఉపేందర్, కేతేపల్లి రాజశేఖర్ తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## దాతల సహకారంతోగ్లాసులు, ప్లేట్లు వితరణ




మధిర రూరల్ ఆగస్టు 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానికశ్రీ వాసవి కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి,యోగా నిత్య సాధన గురువు మరియు వాణి ట్రేడర్స్ అధినేతనాళ్ల శ్రీనివాసరావు దాత సహకారంతో ఎంపీపీఎస్ మడుపల్లి హెచ్ డబ్ల్యు పాఠశాల పేద విద్యార్థులందరికీ రాగిజావ కొరకు సరిపడ గ్లాసులు మరియు మధ్యాహ్న భోజన నిమిత్తము ప్లేట్లు అందజేశారు. 7 వార్డు బి ఆర్ ఎస్ ప్రచార కార్యదర్శి లిమేడికొండ కిరణ్ ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సకల సదుపాయాలు ఉపయోగించుకుని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు తెలియజేశారు. పేటీఎం లో జరిగిన సమావేశంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎల్ . అప్పారావు పిల్లల బ్యాగుల్లో గ్లాసులు ప్లేట్లు లేకుండా చేసి స్కూల్కు ప్లేట్లు గ్లాసులు అందించిన లిశ్రీ నాళ్ల శ్రీనివాసరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద వాలంటీర్ వి.అశోక్ కుమార్, అంగన్వాడీ సిబ్బంది, ఎండిఎం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి



చేవెళ్ల అగస్టు 19(ప్రజాపాలన): ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెనక్కి తీసుకోవాలని సెకండ్ ఏఎన్ఎం లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐటీయూసీ రైతు సంఘం మహిళా సంఘం ఆధ్వర్యంలో చేవెళ్లలో ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, మండల పార్టీ కార్యదర్శి రెడ్డి సహాయ కార్యదర్శి మక్బూల్ ఏఐటీయూసీ అధ్యక్షుడు శివ ప్రధాన కార్యదర్శి దప్పు శివయ్య మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల మాధవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# "బిగ్ బాస్ 7" పై కమల్ హాసన్ లేటెస్ట్ పోస్ట్!




స్మాల్ స్క్రీన్ ఫార్మాట్ లో సక్సెస్ అయినటువంటి పలు షోస్ లో వాటి అన్నిటికి డిఫరెంట్ గా వచ్చిన సెన్సేషనల్ బిగ్గెస్ట్ రియాలిటీ షో బిగ్ బాస్ కూడా ఒకటి. మరి హిందీ సహా మన దేశంలో ఉన్న అన్ని ముఖ్య భాషల్లో కూడా ఈ సూపర్ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఇక మన తెలుగు సహా అటు తమిళ్ లో కూడా ఈ షో ఒకేలా మొత్తం 6 సీజన్లను కంప్లీట్ చేసుకోగా మన తెలుగు సీజన్ కూడా ఇపుడు 7వ సీజన్లోకి అడుగు పెట్టగా అటు తమిళ్ లో కూడా 7వ సీజన్ కూడా స్టార్ట్ కాబోతుంది.అయితే మన దగ్గర రెగ్యులర్ హోస్ట్ గా కింగ్ నాగార్జున ఫిక్స్ కాగా తమిళ్ నుంచి అయితే లోకనాయకుడు కమల్ హాసన్ ఫిక్స్ అయ్యారు. మరి తాను లేటెస్ట్ గా బిగ్ బాస్ 7 పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. ఓ ఇంట్రెస్టింగ్ ప్రోమో కట్ తో తాము ఎప్పుడు వాచ్ చేస్తూనే ఉంటాము అన్నట్టుగా తన స్టైల్ పోస్ట్ ఇప్పుడు పోస్ట్ చేయగా అది వైరల్ గా మారింది. ఇక కమల్ టెలివిజన్ షోస్ తో పాటుగా మరోపక్క పలు భారీ చిత్రాలు కూడా చేస్తున్న సంగతి తెలిసిందే.

# శృతి హాసన్‌కి గోతులు తీసేవారు ఎవరబ్బా?



యూనివర్సిల్ స్టార్ కమల్ హాసన్ కూతురు అయినా కూడా ఒక స్టార్ కిడ్ గా కాకుండా సొంతంగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి మంచి గుర్తింపును దక్కించుకున్న ముద్దుగుమ్మ శృతి హాసన్. బాలీవుడ్ లో తన అదృష్టంను పరీక్షించుకున్న శృతి హాసన్ తెలుగు లో గబ్బర్ సింగ్ తో మొదటి విజయాన్ని సొంతం చేసుకుని అక్కడ నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఈ మధ్య కాలంలో హిందీ సినిమా లు మరియు సిరీస్ లతో పాటు తమిళం ఇంకా తెలుగు భాషల సినిమాల్లో నటిస్తూ దూసుకు పోతుంది. హీరోయిన్ గా ఈమె స్థాయి ఏ రేంజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. భారీ అంచనాల నడుమ రూపొందిన వాల్తేరు వీరయ్య మరియు వీర సింహారెడ్డి సినిమా ల్లో నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో ఈమె రెగ్యులర్ గా తన ప్రియుడు శాంతను గురించి పోస్ట్ లు చేస్తూ ఉండేది. కానీ తాజాగా ఈమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ పోస్ట్ లో... ఈ మధ్య కాలంలో నేను కొందరిని గమనిస్తున్నాను. వాళ్లు గోతులు తీస్తున్నారు. అయితే వారికి తెలియని విషయం ఏంటంటే వారు తీసిన గోతిలో వాళ్లే పడుతారు. అందుకే నేను ప్రస్తుతానికి వారిని చూసి మౌనంగా ఉన్నాను. నా పని నేను చేసుకుంటూ వెళ్తున్నాను. కర్మ వాళ్లకు శిక్ష ను ఖరారు చేస్తుందని నమ్ముతున్నాను అంటూ పోస్ట్ చేసింది. ఉన్నట్లుండి శృతి హాసన్ ఇలాంటి పోస్ట్ ను షేర్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమై ఉంటుందా అంటూ అంతా కూడా జుట్టు పీక్కుంటున్నారు. శృతి హాసన్ వెనుక గోతులు తీయాల్సిన అవసరం ఎవరికి ఉంది.. ఇంతకు శృతి అంతగా కర్మ ను నమ్ముతుందా అంటూ ఆమె అభిమానులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# చరణ్ కొత్త సినిమా స్పీడప్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. దిల్ రాజు నిర్మిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమాను సంక్రాంతి సందర్భంగా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న గేమ్ ఛేంజర్ సినిమా కచ్చితంగా రికార్డు స్థాయి విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే నమ్మకంతో అంతా వెయిట్ చేస్తున్నారు. ఒక వైపు గేమ్ ఛేంజర్ సినిమాలో నటిస్తూనే మరో వైపు బుచ్చిబాబు సినిమా షూటింగ్ లో రామ్ చరణ్ పాల్గొనేందుకు ఓకే చెప్పాడని తెలుస్తోంది. రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఇన్నాళ్లు మందకోడిగా సాగాయి. చరణ్ అతి త్వరలోనే షూటింగ్ కు డేట్లు ఇవ్వడంతో ప్రీ ప్రొడక్షన్ వర్క్ హడావుడి మొదలు అయింది. ఇప్పటికే రెహమాన్ మ్యూజిక్ వర్క్ మొదలు అయిందట. రెహమాన్ తాను చరణ్ సినిమాకు వర్క్ చేస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు. గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ పూర్తి కాకుండానే కొత్త సినిమా పనులు మొదలు పెట్టబోతున్నట్లుగా కూడా సమాచారం అందుతుంది. ప్రస్తుతం బుచ్చిబాబు లొకేషన్స్ వేటలో ఉన్నాడు. స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తి అయింది. అతి త్వరలోనే సినిమాను మొదలు పెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. చరణ్ కొత్త సినిమా పనులు స్పీడ్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాదిలోనే బుచ్చి బాబు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# టాక్.."గేమ్ చేంజర్" రిలీజ్ అప్పుడా?




గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా ఇండియన్జేమ్స్ కేమరూన్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సెన్సేషనల్ పాన్ ఇండియా చిత్రం "గేమ్ చేంజర్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం ఇప్పుడు దశల వారీగా షూటింగ్ జరుపుకుంటూ ఉండగా ఈ చిత్రం రిలీజ్ కోసం ఎప్పటి నుంచో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ ఈ రిలీజ్ ఎప్పుడు అనేది మాత్రం ఇప్పటివరకు అందని ద్రాక్ష లానే మిగిలిపోగా ఆల్రెడీ రిలీజ్ పై అయితే తుది నిర్ణయం శంకర్ గారిదే అని నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చేసారు. అయితే లేటెస్ట్ గా మరో బజ్ ఈ సినిమా రిలీజ్ పై వినిపిస్తుంది. దాదాపు ఈ చిత్రం థియేటర్స్ లో వచ్చేసరికి మరో ఏడాది పట్టేలా ఉందని రూమర్స్ వినిపిస్తున్నాయి. అంటే మళ్ళీ వచ్చే ఏడాది ఆగస్ట్ లో అయితే ఈ చిత్రం రిలీజ్ ఉంటుందట. మరి ఇది ఎంతవరకు నిజం అనేది మేకర్స్ క్లారిటీ ఇచ్చేవరకు అయితే సస్పెన్స్ గానే ఉంటుంది.

# సౌందర్య చెంపపై కాలు పెట్టడం కష్టం అనిపించింది



సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన తమిళ చిత్రం పడయప్ప ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమా తెలుగు లో నరసింహాగా డబ్ అయింది. ఒక తెలుగు సినిమా స్థాయిలో ఇక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుని అప్పట్లో వసూళ్ల వర్షం కురిపించింది అనడంలో సందేహం లేదు. ఆ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలను తాజాగా ఒక చిట్ చాట్ లో రమ్యకృష్ణ షేర్ చేసుకున్నారు. సినిమాలో రమ్యకృష్ణ పాత్ర ఎప్పటికి గుర్తుండి పోతుంది. నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో రమ్యకృష్ణ నటించిన విషయం తెల్సిందే. ఎలాగైనా రజినీకాంత్ ను దక్కించుకోవాలనుకునే నీలాంభరి పాత్రలో రమ్యకృష్ణ నటించింది. తాను ప్రేమించిన వ్యక్తిని సౌందర్య పెళ్లి చేసుకోబోతుందని తెలిసి ఆమె రియాక్ట్ అయ్యే సన్నివేశాలు సినిమాకు హైలైట్. సౌందర్య తన పని మనిషి. తన పని మనిషి తాను ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడం తట్టుకోలేక పోతుంది. అప్పుడే సౌందర్య చెంపపై కాలు పెడుతుంది. తన కాలి కింద ఉండేదానికి అంటూ డైలాగ్ చెబుతుంది. ఆ సన్నివేశం ను చేసేందుకు రమ్యకృష్ణ మొదట ఒప్పుకోలేదట. కానీ సౌందర్య మరియు దర్శకుడు ఒప్పించి మరీ రమ్యకృష్ణ తో చేయించారట. ఆ సన్నివేశానికి అలా చేయడం చాలా ముఖ్యం. సినిమాలోని నీలాంబరి పాత్ర తీరును ఆ సన్నివేశం చూపిస్తుంది. కనుక అలా చేయడం తప్పులేదని వారు చెప్పడం వల్ల తాను అలా చేయడం జరిగింది... కానీ సౌందర్య కాలుపై నా పాదం పెట్టడం చాలా కష్టం అనిపించిందని రమ్యకృష్ణ అంది. అలా చేసినందుకు అప్పట్లో చాలా మంది నన్ను తిట్టారు అని అప్పటి జ్ఞాపకాలను రమ్యకృష్ణ చెప్పుకొచ్చింది.

# "భగవంత్ కేసరి" ఓవర్సీస్ డీల్ పూర్తి..




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ యాక్షన్ డ్రామా "భగవంత్ కేసరి" కోసం అందరికీ తెలిసిందే. మరి భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం అయితే ఇప్పుడు షూటింగ్ శరవేగంగా కంప్లీట్ చేసుకుంటూ ఉండగా ఈ చిత్రం కూడ బాలయ్య కెరీర్ లో మరో బిగ్గెస్ట్ గ్రాసర్ గా నిలుస్తుంది అనే రేంజ్ లో అయితే వస్తుంది. ఇక ఇప్పటికే వచ్చిన టీజర్ పోస్టర్ లు అదిరే రెస్పాన్స్ ని అందుకోగా ఇక సినిమా కూడా హ్యాట్రిక్ హిట్ అవుతుంది అని ఫ్యాన్స్ కూడా ధీమాగా ఉన్నారు. ఇక ఈ చిత్రం లేటెస్ట్ గా అయితే ఓవర్సీస్ డీల్ ని లాక్ చేసుకుంది. ఈ చిత్రం యూఎస్ డిస్ట్రిబ్యూషన్ హక్కులు అయితే ప్రముఖ సంస్థ సరిగమ సినిమాస్ వారు కొనుగోలు చేసినట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ చిత్రానికి అయితే భారీ మొత్తంలో డీల్ కుదుర్చుకున్నట్టుగా తెలుస్తుంది. ఇక ఈ అక్టోబర్ 18 నుంచి అయితే ఈ చిత్రం ప్రీమియర్స్ యూఎస్ లో పడనున్నాయి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989